నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం 11 మే 2025
వైఎస్ఆర్ కడప
పేజీలు - 09





## పులివెందులలో భారీగా
# బంగారం పట్టివేత

**హైదరాబాద్ నుంచి పులివెందులకు తరలిస్తుండగా పట్టుకున్న అధికారులు**

**ఆరు సూట్ కేసులు స్వాధీనం.. విలువ రూ.2కోట్లకు పైనే..**



**పులివెందుల - మేజర్‌న్యూస్ :** వైఎస్సార్ కడప జిల్లా పులివెందులలో శనివారం భారీగా బంగారం పట్టుబడింది. హైదరాబాద్ నుంచి పులివెందులకు ఫార్చ్యునర్ వాహనంలో తరలిస్తున్న రెండు కోట్ల విలువైన బంగారు ఆభరణాలను సేల్స్ టాక్స్ అధికారులు సీజ్ చేశారు. శుక్రవారం అర్ధరాత్రి హైదరాబాదు నుంచి బిల్లులు లేకుండా బంగారం తరలిస్తున్నారనే సమాచారంతో అధికారులు కాపు కాసి ఈ బంగారాన్ని పట్టుకున్నారు. బంగారు ఆభరణాలకు సంబంధించి ఎలాంటి బిల్లులూ చూపకపోవటంతో సీజ్ చేసినట్లుఅధికారులు తెలిపారు. పులివెందుల ..మిగతా 2పేజీలో

# రసాయనాల.. ఫలరాజు!





**మామిడిని కృత్రిమంగా మాగబెడుతున్న వ్యాపారులు**


**నిషేధిత కాల్షియం కార్బైడ్..**

**మోతాదుకు మించి ప్రమాదకర రసాయనాలు వినియోగం**

**పుచ్చకాల్లోకి ఎరిథ్రోసిన్ అనే రసాయనం**

**ఎరుపురంగు కోసం అక్రమ మార్గాలు**

**తనిఖీలు.. అధికారుల చర్యలు నిల్..**



**కడప బ్యూరో - మేజర్ న్యూస్**

ఫల రాజుగా పేరొందిన మామిడి కొందరు వ్యాపారుల అత్యాశ కారణంగా విషతుల్యంగా మారుతోంది. ప్రస్తుతం కాయలను కృత్రిమంగా మాగబెడుతున్నారు. నిషేధిత కాల్షియం కార్బైడ్, ఇతర ప్రమాదకర రసాయనాలను మోతాదుకు మించి వినియోగిస్తున్నారు. వీటి వినియోగం వల్ల ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉమ్మడి కడప జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఈ వ్యవహారం బహిరంగంగానే సాగుతోంది. అదేవిధంగా వేసవిలో చల్లదనం కోసం తినే పుచ్చకాయ లోపల ఎర్రగా కనిపించేందుకు రసాయనాలు ఇంజెక్ట్ చేస్తున్నారు. ముఖ్యంగా ఎరిథ్రోసిన్ అనే రసాయనం, పుచ్చకాయకు ఎరుపు రంగును ఇస్తాయి, కానీ అవి ఆరోగ్యానికి హానికరమైనవి. వీటిపట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.

పండ్లలో ఫలరాజుగా ముద్రపడి వేసవికాలంలోనే విపరీతంగా లభ్యమయ్యే మామిడి పండ్లు రసాయనాల పాలవుతున్నాయి. వ్యాపారుల స్వార్థంతో కృత్రిమంగా మాగబెట్టి ప్రజలను రోగాల్లోకి నెడుతున్నారు. వేసవికాలంలో ఈపండ్లను తినేందుకు ప్రజలు ఎగబడుతుంటారు. నాణ్యమైన ఒక్కమామిడి పండైనా తినాలనే ఆశతో వందలు వెచ్చించి కొనుగోలు చేస్తుంటారు. పసుపుపచ్చగా ఆకర్షనీయమైన రంగుతో చూస్తూనే నోరురూరించేలా కనిపిస్తుంటాయి. బంగినపల్లి, తోటాపూరి, నీలం ఇలా వందల రకాలు అందుబాటులో ఉన్నాయి. కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాలో వేల ఎకరాల్లో మామిడి సాగవుతుంది. మిగతా 2పేజీలో

## అధ్వానంగా
# గ్రామీణ రోడ్లు

**పట్టించుకోని అధికారులు**

**మనేరాంపల్లెలో పాఠశాల దగ్గర రోడ్డుపై రెండు అడుగులు నీరు నిల్వ**

**ఇబ్బందులు పడుతున్న వాహనదారులు**



**దువ్వూరు, మేజర్‌న్యూస్:** దువ్వూరు మండల పరిధిలోని ఒక గ్రామం నుంచి మరొక గ్రామంలోకి వెళ్లే గ్రామీణ లింకు రోడ్లు అద్వానంగా తయారయ్యాయి.ఎన్నో సార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదని ఆయా గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. దాదాపు మూడు దశాబ్దాలుగా ఈ రోడ్డను గురించి పట్టించుకున్న పాపాన పోలేదని వారు పేర్కొంటున్నారు. మనేరాంపల్లె నుంచి పెద్ద సింగ న పల్లె వరకు, పెద్ద సింగనపల్లి నుంచి మదిరేపల్లె వరకు, మనేరాంపల్లె నుంచి క్రీస్తు రాజపురం హైవే రోడ్డు వరకు, చల్లబసాయపల్లె నుంచి రామాపురం వరకు, రామాపురం ..మిగతా 2పేజీలో

## శాస్త్రీయ పద్ధతిలో
# ఆధారాల సేకరణే కీలకం

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** నేరం చేసిన నిందితులు ఎట్టి పరిస్థితులలో చట్టం నుండి తప్పించుకోకూడదని, నేరం చేసిన వారికి తప్పకుండా శిక్షపడేలా చూడాలి అంటే నేరస్థుడు నేరస్థలంలో వదిలిన భౌతిక సాక్ష్యాధారాలను సేకరణ, దర్యాప్తు చేయు విధానంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో సాక్ష్యాలను సేకరించు విధానాలపై మంచి నైపుణ్యం కలిగి ఉండాలనే రాష్ట్ర డి.జి.పి శ్రీ హరీష్‌కుమార్ గుప్తా ఆదేశాల మేరకు కర్నూల్ రేంజ్ సాక్ష్యాలను




**ఫోరెన్సిక్ ఎవిడెన్స్ మేనేజ్మెంట్ పై వర్క్ షాప్‌లో జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్**

**ఫోరెన్సిక్ నిపుణులకు ఘనంగా సన్మానం**

2లో

# అధ్వానంగా గ్రామీణ రోడ్లు

(మొదటి పేజీ తరువాయి)



నుంచి జాతీయ రహదారి వరకు, చిన్న సింగనపల్లె నుంచి మనేరాంపల్లె వరకు, చిన్నసింగనపల్లె నుంచి పెద్దసింగనపల్లె వరకు ఇలా గ్రామీణ ప్రాంత రోడ్లు చాలా అధ్వానంగా తయారయ్యాయని ఆయా గ్రామలకు చెందిన ప్రజలు పేర్కొంటున్నారు. గత ప్రభుత్వాలు ఏ మాత్రం పట్టించుకోలేదని, ఈ ప్రభుత్వం కూడా 11 నెలలు దాటుతున్న రోడ్లు మరమ్మతులు చేయ లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడం లేదని వారు విమర్శిస్తున్నారు. అంతేకాకుండా కొన్ని గ్రామాలలో రోడ్డు పక్కన ఉన్న పొలాల రైతులు రోడ్డును ఆక్రమిస్తూ చిన్న బాటలా తయారు చేస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ విషయమై పలు దఫాలుగా అధికారులకు తెలిసిన పట్టించుకున్న పాపన పోలేదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోని వచ్చే వర్షాకాలానికి ముందుగానే గ్రామీణ ప్రాంత రోడ్లు వేయాలని ఆయా గ్రామనికి చెందిన ప్రజలు తెలియజేస్తున్నారు.అలాగే మానేరామ్ పల్లె గ్రామంలొ ప్రభుత్వ పాఠశాల దగ్గర రోడ్డు గుంతలు పడి రెండు అడుగుల లోతు వర్షం నీరు నిలపడుతున్నాయి. గుంతలో మోటర్ సైకిల్లు వెళ్లాలంటే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికీ చాలామంది మోటర్ సైకిల్ లో నుంచి కింద పడి గాయాలయాయని గ్రా మస్తులు పేర్కొంటున్నారు. వెంటనే ఆర్ అండ్ బి అధికారులు స్పందించి ఆ గుంతను పూడ్చాలని చుట్టుపక్కల గ్రామస్తులు పేర్కొంటున్నారు.

# రసాయనాల.. ఫలరాజు

(మొదటి పేజీ తరువాయి)

ఇక్కడి నుంచి చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్ వంటి పట్టణాలతో పాటు లోకల్ మార్కెట్‌కు నిత్యం సరఫరా అవుతూనే ఉంటాయి. అయితే దీపం ఉండగానే ఇలు చక్కబెట్టుకోవాలనే చందంగా కొంత మంది వ్యాపారులు పండ్లు పక్వానికి రాకముందే వాటిని ప్రమాదకర రసాయనాలతో మాగబెడుతున్నారు. ఈ పండ్లను తింటే ఆరోగ్య సమస్యల బారినపడే ప్రమాదముంది. దీర్ఘకాలికంగా ఇలాంటి పండ్లను తీసుకోవడం ద్వారా క్యాన్సర్, అల్సర్, కాలేయం (లివర్), మూత్రపిండం (కిడ్నీ), జీర్ణ సంబంధిత వ్యాధులు, కాళ్లు, చేతులు తిమ్మిర్లు, నరాల బలహీనతలకు గురయ్యే అవకాశముంది. కాల్షియం కార్బైడ్ ద్వారా వెలువడే ఎసిటిలిన్ వాయువు నాడీ వ్యవస్థ మీద ప్రభావం చూపి తలనొప్పి, దీర్ఘకాలిక మత్తు, శక్తిని కోల్పోయే ప్రమాదముంది. చిన్నారుల్లో వ్యాధి నిరోధక శక్తి తగ్గి శ్వాస సంబంధిత ఇబ్బందులు తలెత్తుతాయి. గర్భిణుల్లో హార్మోన్లు దారి తప్పుతాయి. సహజమైన పద్ధతిలో పండిన పండ్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. 2011 ఆహార భద్రత, ప్రమాణాల నిబంధనలు ప్రకారం ప్రభుత్వం కార్బైడ్, ఎసిటిలిన్ రసాయనాలను నిషేధించి సహజంగా పండించే ఇథిలిన్‌ను మాత్రమే 100 పీపీఎం వరకు వినియోగించేందుకు అనుమతిచ్చింది. అయితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం సుమారు 20 కిలోల పండ్లకు 5 గ్రాముల ఇథిలిన్‌ను వినియోగించాల్సి ఉంటుంది. కాని వ్యాపారులు మేలిమి పండులా కనిపించేందుకు కార్బైడ్‌ను వినియోగిస్తున్నారు. ఆమోదించిన ఇథిలిన్‌తో పోలిస్తే కార్బైడ్, ఇతర రసాయనాలు మార్కెట్‌లో చౌకగా లభిస్తుండటంతో వీటిని వ్యాపారులు యథేచ్ఛగా వాడుతున్నారు.

**అలా చేస్తే జైలు శిక్ష, జరిమానా..**

ఆహార సురక్ష ప్రమాణాల చట్టం–2006 ప్రకారం కాల్షియం కార్బైడ్‌తో మామిడి పండ్లను మాగించకూడదు. కార్బైడ్ వాడిన పండ్లను తినడం వల్ల ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయి. నిబంధనలకు విరుద్ధంగా కార్బైడ్‌తో మాగ బెట్టిన వారికి, అమ్మేవారికి ఏడాది జైలు శిక్ష, రూ.3 లక్షల జరిమానా విధించే అవకాశం ఉంది. ఉమ్మడి కడప జిల్లాలో గత కొన్నేళ్లుగా దాడులు చేసిన దాఖలాలు లేవు. ఆరోగ్య సమస్యలు కృత్రిమంగా పండించిన పండ్లను తిన్న వారికి వాంతులు, విరేచనాలు, దాహం ఎక్కువగా కావటం, కడుపులో తిప్పటం వంటి సమస్యలు వస్తాయని వైద్యులు చెప్తున్నారు. మామిడి పండ్లను తినే ముందు ఉప్పు నీటిలో కడగాలని కృత్రిమంగా పండించిన పండ్లను సాధ్యమైనంత వరకు తినకపోవడం మంచిదని సూచిస్తున్నారు.



**ఎరుపురంగు కోసం పుచ్చకాయలో ఎరిత్రోసిన్..**

పుచ్చకాయకు రసాయనాలు కలుపుతున్నారని చాలా మంది భావిస్తున్నారు. ముఖ్యంగా పుచ్చకాయ లోపల ఎర్రగా కనిపించేందుకు రసాయనాలు ఇంజెక్ట్ చేస్తున్నారు. ఎరిత్రోసిన్ అనే రసాయనం, పుచ్చకాయకు ఎరుపు రంగును ఇస్తాయి. అవి ఆరోగ్యానికి హానికరమైనవి. పుచ్చకాయ లోపల గుజ్జును ఎర్రగా మార్చడానికి ఇది ఎక్కువగా ఉపయోగిస్తారు. ఇలా రసాయనం ఎక్కించిన పుచ్చకాయ తింటే కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు, మలబద్ధకం, కడుపు ఇన్ఫెక్షన్లు వంటి సమస్యలు తలెత్తుతాయని వైద్యులు చెబుతున్నారు. పక్వానికి రాని చిన్నచిన్న కాయలను కొనుగోలు చేసి వాటికి రసాయనాలను ఎక్కించి బహిరంగ మార్కెట్లో విక్రయిస్తుంటారు. పది.. పాతికకేపుచ్చకాయ ఇచ్చారని సంబరపడి వాటిని తింటే ప్రమాదాన్ని కొనితెచ్చుకున్నట్లే. పుచ్చకాయ కట్ చేసిన ముక్క లోపలి భాగాన్ని దూది ముక్కతో రుద్దండి. దూది రంగు మారితే, అది కల్తీ పుచ్చకాయ అని అర్థం చేసుకోవచ్చు. పుచ్చకాయ పైభాగం మెత్తగా ఉంటే అది లోపల కుళ్లిపోయిందని అర్థం. అలాగే, పుచ్చకాయ తొక్క మీద తెల్లటి పొడి పదార్థం ఉంటే, అది కార్బైడ్ అని అర్థం. వాస్తవానికి వేసవి తాకిడి తట్టుకునేందుకు ప్రజలు ఎక్కువగా పుచ్చకాయను ఆస్వాదిస్తూ ఉంటారు. పుచ్చకాయవల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయి. అందుకే వేసవిలో పుచ్చకాయను తినేందుకు అసక్తి చూపుతారు. దీన్ని అవకాశంగా చేసుకుని వ్యాపారులు అక్రమ మార్గంలో రసాయనాలు ఎక్కించిన పంట్లను ప్రజలకు అంటగడుతున్నారు. వీటిపట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పులివెందులలో భారీగా బంగారం పట్టివేత

(మొదటి పేజీ తరువాయి)

మండలం నల్లపురెడ్డిపల్లె వద్ద వాహనాన్ని ఆపగా, 6 సూట్ కేసుల్లో రెండు కోట్ల రూపాయలు విలువచేసే బంగారు ఆభరణాలు, వజ్రాలు ఉన్నట్లు వెల్లడించారు. పులివెందులకు చెందిన జగదీశ్ అనే వ్యక్తి వీటిని తీసుకువస్తున్నట్లు అధికారులు గుర్తించారు. పులివెందులలోని బంగారు దుకాణాలకు వీటిని తీసుకొస్తున్నట్లు చెబుతున్నారు. వీటికి సంబంధించిన బిల్లులు వేరేచోట ఉన్నాయని నిందితులు చెప్పడంతో సీజ్ చేసిన బంగారాన్ని ఐటీ శాఖ అధికారులకు అప్పగించనున్నారు.

# ఏపి బి.సి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో మెగా డి.యస్.సి పరీక్షల కొరుకు ఆన్ లైన్ ద్వారా ఉచిత శిక్షణ

**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ, సంచాలకులు విజయవాడ వారి ఆదేశాల మేరకు ఆంధ్ర ప్రదేశ్ బి.సి స్టడీ సర్కిల్, కడప నందు మెగా డి.యస్.సి పరీక్షల కొరుకు ఆన్ లైన్ ద్వారా త్వరలో ఉచిత శిక్షణ ఇవ్వబడునని తెలిపారు. టెట్ (టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్)పరీక్షలో అర్హత సాధించిన వారికి కడప జిల్లా వాసులకు మాత్రమే బి.సి మరియు ఈడ్లఎస్ ఈబిసి, యస్.సి యస్.టి కేటగిరీలకు చెందిన అభ్యర్థుల నుండి మెగా డి.యస్.సి (ఎస్‌జిటి, ఎస్.ఏ) పరీక్షల కొరకు మార్చి 10 వ తేదీ నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. మెగా డి.యస్.సి. ఆన్ లైన్ ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తు చేయు వారు టెట్ (టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్) పరీక్షలో అర్హత సాధించిన మార్కుల పత్రము, నేటివిటీ పత్రము, కుల దృవీకరణ పత్రము,ఆధార్ కార్డు మరియు 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి ఆంధ్రప్రదేశ్ బి.సి స్టడీ సర్కిల్ ఓల్డ్ రిమ్స్ గల బి.సి భవన్ రెండవ అంతస్తు. కడప కార్యాలయము నందు మీ దరఖాస్తులు అందజేయ వలెను. మరిన్ని వివరాలకు నేరుగా కార్యాల యములోగాని. ఫోన్ నెం.98 49919221, 99664 18572 నందు ఇ మెయిల్ dbcweo.ysr.22@ gmail. com ద్వార సంప్రదించగలరు వై.యస్.ఆర్ కడప జిల్లా ఆంధ్రప్రదేశ్ బి.సి స్టడీ సర్కిల్ సంచాలకులు డా.రాజ్యలక్ష్మి ప్రకటన ద్వారా తెలియజేశారు.

# 13 ఫుల్ బాటిళ్లు గోవా మద్యం పట్టివేత

**ఎర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్ :** ఎర్రగుంట్ల రైల్వే స్టేషన్లో రాత్రి గోవా ట్రైన్ లో ప్రొద్దుటూరు కి చెందిన దస్తగిరి, గంగుల కొండయ్య ఇద్దరు వ్యక్తులు 13 ఫుల్ బాటిల్ గోవా మద్యం తీసుకొని వెళ్తుండగా పట్టుకున్నట్లు ఎర్ర గుంట్ల నరేష్ బాబు తెలియజేశారు. వీరిద్దరూ గోవా రైలు నుంచి దిగి పొద్దు టూరుకి పోతుండగా రైల్వే స్టేషన్లో తనిఖీలు చేస్తున్న పోలీసులు వీరి వద్ద నుంచి 13 ఫుల్ బాటిల్ గోవా మద్యం( 750 యం.ఎల్) పట్టుకున్నట్లు ఆయన తెలియజేశారు. పూర్తి వివరాల కోసం విచారణ చేస్తున్నామన్నారు.

# శాస్త్రీయ పద్ధతిలో ఆధారాల సేకరణే కీలకం

(మొదటి పేజీ తరువాయి)

సేకరించు విధానాలపై మంచి నైపుణ్యం కలిగి ఉండాలనే రాష్ట్ర డి.జి.పి శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు కర్నూల్ రేంజ్ డి.ఐ.జి డా. కోయ ప్రవీణ్ ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పర్యవేక్షణలో స్థానిక 'పెన్నార్' పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో వర్క్ షాప్ నిర్వహించారు. పోలీసు అధికారులకు, సిబ్బందికి,ప్రభుత్వాస్పత్రి వైద్యులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు ఫోరెన్సిక్ ఆధారాల సేకరణ, నిర్వహణ, చైన్ ఆఫ్ కస్టడీ మార్గదర్శకాలు, నేర పరిశోధనలో అనుసరించవలసిన విధి విధానాలు, ఆధునిక శాస్త్రీయ ప్రమాణాలు తదితర అంశాలపై జిల్లా ఎస్పీ శ్రీ ఇ.జి అశోక్ కుమార్ పర్యవేక్షణలో ఫోరెన్సిక్ నిపుణులచే వర్క్ షాప్ లో భాగంగా ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ మాట్లాడుతూ.. నేర స్థలం పరిశోధనలో దర్యాప్తు అధికారులు ఆధారాలు సేకరించవలసిన సమయంలో అందుకు అనుగుణంగా నేరం జరిగిన చోటుకు పోలీసులు ఏ విధంగా రక్షణ కల్పించాలి, నేర స్థలంలో డి.ఎన్.ఏ.,రక్త నమూనాలు, మానవ అవయవాలు, నార్కోటిక్స్, మత్తు పధార్ధాలు, వివిధ రకాల విషాలు, ఆడియో, వీడియో, వివిధ పత్రాలు, భౌతిక సాక్ష్యాధారాలను ఏవిధంగా సేకరించాలి, ప్యాకింగ్, నిల్వ, భద్రపరచడం, లెటర్ ప్రిపరేషన్, ఫోరెన్సిక్ ల్యాబ్ నుంచి నివేదికను వారంలోనే పొందే విధానం, కోర్టుకు తీసుకెళ్లే సమయంలో పాటించవలసిన జాగ్రత్తలు అనే అంశాలపై వర్క్ షాప్ లో ప్రముఖ ఫోరెన్సిక్ నిపుణుల తో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. నేరస్తులకు కోర్టుల్లో శిక్షలు పడితేనే నేరాలు తగ్గుతాయన్నారు. ఆ దిశగా అత్యంత అధునాతన శాస్త్రీయ ప్రమాణాలు, పద్ధతులు అందిపుచ్చుకుని కేసులు దర్యాప్తు చేపట్టి కేసులు విచారణ ప్రారంభమైన సమయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సమ న్వయంతో దోషులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మారు తున్న పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ పద్దతిలో కేసుల దర్యాప్తు ఉండాల న్నారు. దర్యాప్తు అధికారులకు ఫోరెన్సిక్ భౌతిక ఆధారాల సేకరణలో పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలన్నారు. నేర స్థలం పరిశోధనలో ప్రతి సాక్ష్యం కీలక మని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. నిపుణులు చెప్పే ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా అవగా హన చేసుకోవాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. ఈ సదస్సులో ఫోరెన్సిక్ నిపుణులు సంఘటనా స్థలంలో నార్కోటిక్స్, మత్తు పదార్థాలు, వివిధ రకాల ప్రాణాంతకమైన విషాలు, డిఎన్‌ఏ, రక్త నమూనాలు, మానవ అవయవాలకు సంబంధించిన సాక్ష్యాల సేకరణ, సైబర్ నేరాలలో పాటించవలసిన అంశాలు, ఆడియో, వీడియో, ముఖ్యమైన పత్రాల సేకరణలో పాటించవలసిన మెళకువల గురించి కూలంకషంగా వివరించారు. సేకరించిన సాక్షాధారాలను ఏ విధంగా భద్రపరచాలి.. భద్రపరిచిన వాటిని ఫోరెన్సిక్ ల్యాబ్ లకు పంపే సమయంలో ఎలా ప్యాకింగ్ చేయాలి. సదరు ఆధారాల ద్వారా ఎలాంటి సమాచారం కోరుకుం




టున్నామో ఎలా తెలియజేయాలి.. వంటి అంశాలను గూర్చి విపులంగా వివరించారు. సాక్ష్యాల సేకరణలో చేయకూడని పొరపాట్లు గురించి విపులంగా విశదీకరించారు. నిపుణులు తెలియజేసిన అంశాలకు గురించి, పోలీస్ అధికారులు వారికున్న సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.

**ఫోరెన్సిక్ నిపుణులకు సన్మానం..**

అనంతరం వర్కు షాపులో పాల్గొన్న ఫోరెన్సిక్ నిపుణులు హాసిం బాషా, డా.ఎం.కిషోర్ కుమార్ రెడ్డి, కుమారస్వామి, శ్యాంప్రసాద్ లను జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్ శాలువా కప్పి ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను బహూకరించారు. ఈ వర్క్ షాప్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, డి.డి ప్రాసిక్యూషన్స్ ఎస్.ఖదీరున్నీసా, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ ఎన్.సుధాకర్, కడప డి.ఎస్.పి జి.వెంకటేశ్వర్లు, ప్రొద్దుటూరు డి.ఎస్.పి పి.భావన, మైదుకూరు డి.ఎస్.పి రాజేంద్రప్రసాద్, మహిళా పి.ఎస్ డి.ఎస్.పి బాలస్వామి రెడ్డి, ట్రైనీ డి.ఎస్.పి భవాని, డిసిఆర్బి సిఐ ఈశ్వర్ రెడ్డి, ఎస్.బి ఇన్స్పెక్టర్ దారెడ్డి భాస్కర్ రెడ్డి, కోర్ట్ మానిటరింగ్ సెల్ ఇంచార్జ్ సి.ఐ వినయ్ కుమార్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ఏ.పి.పి లు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు పాల్గొన్నారు.

# 150 కోట్ల భారతీయుల క్షేమం కోసం 15 లక్షల జవాన్ల కృషి - మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** 150 కోట్ల భారతీయుల క్షేమం కోసం 15 లక్షల జవాన్లు అవిరామంగా కృషి చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక దొరసానిపల్లె లోని ఆయన నివాసంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాకిస్తాన్ భారత్ పై చేసిన దుశ్చర్యలకు ప్రధాని మోడీ తీసుకున్న నిర్ణయం సముచితమైనదేనని అన్నారు. దేశం కోసం తన ప్రాణాలు అర్పించిన ఆంధ్రప్రదేశ్ కు చెందిన సైనికుడు మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి వైసీపీ శ్రేణులు నివాళులు అర్పించారు. దేశంలోని ప్రజలందరూ రక్షణ పొందుతున్నారంటే బార్డర్లో పనిచేస్తున్న సైనికులే కారణమని రాచమల్లు తెలిపారు. త్రివిధ దళాల సైనికుల రుణం ఏమిచ్చినా తీర్చుకోలేమని అన్నారు. దేశం మనకేమిచ్చింది కాదు దేశానికి మనమేమి ఇచ్చామనేది ఈ సందర్భంలో ప్రతి ఒక్కరు ఆలోచించాలని, ఉగ్రవాద పోరులో తనవంతు బాధ్యతగా మాజీ శాసనసభ్యులకు ఇచ్చే పింఛను ఒక నెల మొత్తాన్ని జాతీయ రక్షణ నిధికి ఇస్తున్నట్లు తెలిపారు. ఉగ్రవాద పోరులో భారత ప్రభుత్వం ఇచ్చే ప్రతి ఆదేశాన్ని ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. అవసరమైతే ప్రాణాలు ఇచ్చేందుకు కూడా తాను సిద్ధమని స్పష్టం చేశారు. ప్రజలు కూడా అన్నిటికీ అతీతంగా దేశం కోసం ప్రాణాలకు ఇస్తున్న సైనికుల కొండగా నిలవాలని రాచమల్లు పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో కడప జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ జైష్టది శారద, పొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు 32 వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, ప్రొద్దుటూరు పార్టీ మండల ప్రెసిడెంట్ మార్తల ఓబుల్ రెడ్డి, రాజుపాలెం మండల పార్టీ అధ్యక్షులు కొండారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు గుర్రం లావణ్య, రాగుల శాంతి, మన్నె సత్యం, కంకర సుబ్బారెడ్డి, పాతకోట వంశీధర్ రెడ్డి, ప్రొద్దుటూరు నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షులు దేసు రామ్మోహన్ రెడ్డి, మరికొందరు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# దేశం బాగుండాలి దేశాన్ని రక్షించే సైనికులు బాగుండాలి



**బద్వేల్ టౌన్, మేజర్‌న్యూస్:** దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని, మన శత్రుదేశం పాకిస్థాన్ మట్టి కరి పించాలని దృఢ నిశ్చయంతో ఉన్న ఇండియన్ ఆర్మీకి, దేశ ప్రజలను కంటికి రెప్పలా కాపాడే సైనికులకు మనో ధైర్యాన్నిచ్చే విధంగా దేశ ప్రజలంతా మీతోనే ఉన్నారు అనే ఒక చక్కటి సందేశం పంపించడానికి భారతీయ జనతా పార్టీ ప్రతి దేవాలయంలో పూజలు నిర్వహించి సైనికులకు మనోస్థైర్యాన్ని కలిగించాలని చేపట్టిన కార్యక్రమం లో భాగంగా కడప జిల్లా పార్లమెంట్ కన్వీనర్ బొమ్మనా సుబ్బరాయుడు ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా పూజలు నిర్వహించి బిజెపి కార్యకర్తలు నినాదాలు చేశారు.

# నరసింహ జయంతికి భక్తులకు ఆహ్వానం



వల్లూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలో వల్లూరులోని పడమట వీధిలో వెలిసి ఉన్న శ్రీ నరసింహస్వామి ఆలయం (పిచ్చమ్మ సత్రం)వద్ద ఆదివారం నరసింహ స్వామి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు, స్వామివారికి జరిగే ప్రత్యేక పూజా కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు, ఇక్కడికి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాకులు ముదిగోటి వెంకటసుబ్బయ్య, చిన్న వెంకటసుబ్బయ్య, అంబటి నరసింహులు శెట్టి తెలిపారు, అనంతరం సాయం త్రం స్వామివారి గ్రామోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు, ఈ గ్రామోత్సవములో కోలాట ప్రదర్శన ఉంటుందన్నారు.

# టిడిపి స్తంభం పడగొట్టిన గుర్తు తెలియని వ్యక్తులు




**జమ్మలమడుగు,మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని మైలవరం మండలంలోని చిన్నకొమెర్ల గ్రామంలో శనివారం ఉదయం తెల్లవారు జాము న 3గంటల సమయంలో గుర్తు తెలియని పార్టీ వర్గీయులు తెలుగు దేశం పార్టీకి చెందిన జెండా స్తంబాన్ని విరగకొట్టడం జరిగింది అనీ కూటమి నాయకులైన కర్నాటి రామాంజనేయరెడ్డి, బచ్చు ప్రసాద్ రెడ్డి, వల్లం బాయి మునిప్రసాద్ రెడ్డి,కే.ఎస్ రామాంజనేయరెడ్డి తెలిపారు. ఇలాంటి పనుల వలన గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులకి దారి తీస్తుంది అని తెలిపారు.కావున పోలీస్ వారు చట్ట పరమైన చర్యలు తీసుకొనవలసిందిగా కోరడమైనది తెలిపారు.

# మురళి నాయక్ చిత్రపటానికి నివాళులు



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని ఎస్సీ కాలనీ లో వైయస్సార్సీపి తాలూకా అధ్యక్షుడు అగ్రహారం, రవి, దివ్యాంగుల అధ్యక్షులు చాగలేటి భాస్కర్, చిన్నారులతో కలిసి శ్రీ సత్యసాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గంలోని గోరంట్ల మండలం, గడ్డంతాండ పంచాయతీ కళ్లి తాండా గ్రామానికి చెందిన మురళి నాయక్ చూపిన ధైర్య,సాహసాలు రాష్ట్రానికే గర్వకారణం అని వారు కొనియాడారు. అయన ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంభానికి దేవుడు తోడు ఉండాలని వారు అన్నారు. అలాగే మురళి నాయక్ జమ్మూ కాశ్మీర్ యుద్ధభూమిలో దేశ ప్రజల ప్రాణాల రక్షణ కోసం పోరాడుతూ వీరమరణం పొందడం చాలా బాధాకరమని వారు అన్నారు. మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించామన్నారు.

# దేశ సరిహద్దుల్లో వీరమరణం పొందిన జవాన్‌కు అశ్రునివాళి




**జమ్మలమడుగు మేజర్‌న్యూస్:** భారత్,పాక్ మధ్య జరుగుతున్న యుద్ధంలో దేశ సేవలో యుద్ధంలో వీర మరణం పొందిన ఆంధ్రప్రదేశ్ కు చెందిన మరి ముఖ్యంగా మన రాయలసీమ బిడ్డ మురళీ నాయక్ కు అశ్రు నివాళి అని డివైఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల.శివకుమార్,గండికోట చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ వై.చంద్రశేఖర్ రెడ్డి లు తెలిపారు.శనివారం నాడు డివైఎఫ్ఐ మరియు గండికోట చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ గాంధీ విగ్రహం వద్ద వీర జవాన్ కు కొవ్వొత్తులతో నివాళి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం దేశం కోసం యుద్ధంలో వీరమరణం పొంది దేశంలో ఎంతోమందికి యువతకు ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి గా మురళీ నాయక్ నిలిచారు అన్నారు.ప్రస్తుతం పాకిస్తాన్ తో యుద్ధం చేస్తున్న భారత సైనికులకు దేశం మొత్తం అండగా నిలవాలి అన్నారు.భవిష్యత్ లో ఉగ్రవాదం అనే పదం లేకుండా వినపడాలి అన్నారు.యుద్ధంలో వీర మరణం పొందిన జవాన్ మురళీ నాయక్ కుటుంబాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని అన్నారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని అన్నారు.సురేంద్ర చారిటబుల్ ట్రస్ట్ సీఈఓ చింతకుంట సురేంద్ర,బిషప్ సంతోష్ విజయ్ కుమార్,గండికోట చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ పీరయ్య,డివైఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు ప్రసాద్,పట్టణ సహాయ కార్యదర్శి మహేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పాలాజీ వెంకటస్వామి,కాంగ్రెస్ పార్టీ మాజీ ఎస్సీ సెల్ కార్యదర్శి మగ్రి.ప్రకాశం, రిటైర్డ్ ఉపాధ్యాయులు పి రాజగోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు కుళాయి, స్వామినాథ్, జీవి సుబ్బారెడ్డి ప్రతాపరెడ్డి, నారాయణదాసు, చాంద్ బాషా రిటైర్డ్ పింఛన్ అసోసియేషన్ కార్యదర్శి దేవదానం, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** రోడ్డు భద్రతపై వాహనదారులు, ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పోలీసు అధికారులు సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా కడప జిల్లాలో రోడ్డు భద్రత పై కర్నూలు రేంజ్ డీఐజీ డా. కోయ ప్రవీణ్ ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ సూచనలతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ల పరిధిలోని విద్యార్థినీ, విద్యార్థులకు, యువతకు, ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లకు, ద్విచక్ర వాహన దారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ హెల్మెట్‌లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుం డా వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం, సీటు బెల్టు ఉపయోగించకపోవడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. పిల్లలపై చాలా గురుతర బాధ్యతలు ఉన్నాయని, వారి తల్లిదండ్రులు, అన్నదమ్ములతో సుఖసంతోషాలతో ఉండాలంటే వారి పెద్దలకు రోడ్డు భద్రతపై చెప్పాల్సిన అవసరం ఉందని అవగాహన కల్పించారు. విద్యార్థులు రోడ్ క్రాస్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

**తల్లి దండ్రులకు పోలీసుల కౌన్సెలింగ్..**

వాహనం నడిపేటప్పుడు వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్ పత్రాలు, లైసెన్స్‌లను చోదకులు తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని అన్నారు. పౌరులందరూ రోడ్డు భద్రతా నియమాలకు కట్టుబడినప్పుడే ప్రమాదాలు అరికట్టవచ్చన్నారు. ఆటో, టాక్సీ డ్రైవర్లు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని, యూనిఫామ్ ధరించాలని, క్రమశిక్షణతో వాహనం నడపాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లకూడదని తెలిపారు. పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడపడం వల్లనే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నా రు. డ్రైవింగ్ చేసేటప్పుడు మానసిక, శారీరక ఏకాగ్రత ఎంతో అవసర మన్నారు.

# మమల్ని రాజకీయంగా వాడుకోకండి

**జగన్ మోహన్ రెడ్డి హయాం నుంచే గౌరవ వేతనం వస్తోంది**
**ఎవ్వరు మేలు చేసిన కృతజ్ఞత తెలపడం మా ధర్మం**
**ఫాస్టర్ల సంఘం ప్రతినిధులు**



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** మా గుండెల నిండా వైయస్ఆర్ కుటుంబం అంటే అభిమానం గౌరవం ఉన్నాయి, ఈ రోజు మేము పులివెందుల లో నిలబడ్డాం అంటే దానికి కారణం వైయస్ కుటీంబీకులే కానీ వారు ఏ రోజు కూడా మమ్మల్ని రాజకీయ పార్టీ కొమ్ము కాసే పరిస్థితి రానివ్వలేదు, కానీ ఈ రోజు సహాయం చేసిన వారికి కృతజ్ఞతలు తెలపడం కోసం మమల్ని స్వామిదాస్ అనే వ్యక్తి ఒక చర్చి లో కలవడం జరిగింది దాని తరువాత పార్టీ పెద్దలకు తెలిపితే బాగుంటుంది అని అక్కడ నుంచి పార్టీ ఆఫీస్ కు తీసుకెళ్లి అక్కడ మా ఫోటో లు తీసి సోషియల్ మీడియా వేదిక గా ఒక పార్టీ కి ఆపాదించడం వలన చాలా దిగ్భ్రాంతి కలిగింది, దయచేసి మమల్ని రాజకీయంగా ఉపయోగించకుండా మీ నాయకుల మెప్పు పొందడం కోసం ఈ లాంటి కార్యక్రమాలు చేయడం మానుకోవాలని తెలిపారు, కార్యక్రమం లో పాస్టర్‌ల సంఘం సభ్యులు కృపారాజు, దావీదు, డేవిడ్ రాజు పాల్గొన్నారు

## రూ.1.30 కోటితో ఎర్రగుంట్ల మున్సిపాల్టిలో

# ప్రత్యేక పైపులైన్

### ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి చొరవతో డిఎంఎఫ్ నిధుల కింద రీప్లేస్‌మెంట్ పనులు.



**ఎర్రగుంట్ల రూరర్ మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధి లోని తాగునీటి ఎద్దడి పరిష్కారం కోసం డిఎంఎఫ్ నిధులతో ప్రత్యే క పైప్లైన్ రీప్లేస్మెంట్ పనులను చేస్తున్నామని ఎర్రగుంట్ల మున్సి పల్ కమిషనర్ శేషఫణి తెలియ జేశారు. ఈ సందర్భంగా ఆయన పనుల వివరాలు తెలియజేస్తూ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినా రాయణ రెడ్డి ఎర్రగుంట్ల మున్సి పాలిటీలో కొన్ని ఏరియాలలో పైపులైను లేకపోవడంతో, దెబ్బ తిన్న పైపులను చోట్ల ప్రత్యేక పైపు లను వేయాలని ఆదేశించాలన్నా రు. ఆ మేరకు డిఎంఎఫ్ నిధుల కింద రూ. 1.30 కోటి రూపాయలు మంజూరు చేయించారన్నారు. ఆ నిధుల కింద ఎర్రగుంట్ల పట్టణంలో వినాయక నగర్, శ్రీ ఎరువాక గంగమ్మ దేవలయం వీధి, దొండపాడు రస్తా, పూల బజార్ తదితర ఏరి యాలలో నూతనంగా పైపులను వేస్తున్నామన్నారు. ఈ పైపులను వేయ డం వలన ఆయా ఏరియాల్లో ప్రజలకు నీరు ఇబ్బంది లేకుండా సరఫరా అవుతుంది అన్నారు. వేసవి కాలం కావడంతో నీటిని కూడా ప్రజలు పొదుపుగా వాడుకోవాలన్నారు బోర్లలో నీటి మట్టం తగ్గిపోయే అవకాశం ఉందన్నారు. నీటి సరఫరాకు ఆటంకం కాకుండా నీటిని సరఫరా చేస్తున్నా మని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

## సైనికులకు ఆత్మస్థైర్యం చేకూరాలి

### బిజెపి మండల అధ్యక్షులు ముల్లాఅస్మద్



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని భారత సైనికులకు ఆత్మ స్థైర్యం చేకూరాలని పుణ్యక్షేత్రమైన వెల్లాలలోని శ్రీ చెన్నకేశవ సంజీవ రాయ స్వామికి శనివారం భారతీ య జనతా పార్టీ మండల అధ్యక్షు లు ముల్లా అస్మద్ ఆ పార్టీ మండల సీనియర్ నాయకులు ప్రత్యేక పూ జలు నిర్వహించారు ఈ సంద ర్భంగా యావత్ భారతదేశానికి సంఘీభావం తెలిపారు భారత్ పాక్ యుద్ధంలో వీరమరణం పొందిన రాయల సీమ ముద్దుబిడ్డ జవాన్ మురళి నాయక్ కు అశ్రు నివాళి ఘటించారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి సీనియర్ నాయకులు తులసీశ్వర్ రెడ్డి దిలీప్ రెడ్డి వీరభద్రారెడ్డి రాజారెడ్డి వెంకట కొండారెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారతదేశ సైన్యానికి, ప్రభుత్వానికి సంఘీభావంగా భారీ ర్యాలీ



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** పట్టణంలోని టిడిపి ఆధ్వర్యంలో భారతదేశ సైన్యానికి, ప్రభుత్వానికి సంఘీభావంగా భారీ ర్యాలీ నిర్వహించారు. శనివారం సాయంత్రం టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి అధ్యక్షతన ఈ ర్యాలీ చేప ట్టారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి జాతీయ జెండాలు, కొవ్వొత్తుల తో ప్రొద్దుటూరు రోడ్డు మీదుగా గాంధీ కూడలి వరకు ర్యాలీగా వచ్చారు. యుద్ధంలో వీరమరణం పొందిన శ్రీ సత్య సాయి జిల్లాకు చెందిన మురళి నాయ క్‌కు నివాళులర్పించారు. దేశానికి మద్దతుగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ ముస్లిం సోదరులతో పాటు స్థానిక ప్రజలు కూడా పాల్గొని దేశానికి మద్దతుగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్య కర్తలు మొదలగు వారు పాల్గొన్నారు.


## దేవుని కడపలో కన్నుల పండువగా ప్రారంభమైన.. తెప్పోత్సవాలు



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** వైఎస్సార్ కడపజిల్లా దేవుని కడపలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం తెప్పోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలలో మొదటి రోజు ఆలయ ఆవరణలో ప్రత్యేక స్నానపీఠంపై శ్రీకృష్ణుడు, గోదాదేవి ఉత్సవమూర్తులను కొలువుతీర్చి తులసి, పుష్పమాలలతో అలంకరించి పాలు, తోనె, కొబ్బరి నీరు పసుపు, గంధం, సుగంధం, పరిమళంతో సహస్రధారా భిషేకం చేశారు. అనంతరం ధూప దీప నివేదన, కర్పూర హారతిని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శిం చుకున్నారు.అనంతరం సాయంత్రం ప్రత్యేక తిరుచ్చిపై శ్రీకృష్ణుడు, గోదాదేవి ఉత్సవమూర్తులను కొలువుదీర్చి బంగారు ఆభరణాలు పుష్పమాలలతో అలంక రించి మంగళ వాయిద్యాల నడుమ ఆలయం నుండి పుష్కరిణి వరకు ఉరేగిం పుగా తీసుకొచ్చారు. పుష్కరిణిలో తెప్పపై శ్రీకృష్ణుడు, గోదాదేవిని కొలువుదీర్చి బంగారు అభరణాలు, పుష్ప మాలలతో అలంకరించి వేద పారాయణం, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి పుష్కరిణిలో మూడు చుట్లు విహరించారు. ఈ సందర్భంగా హిందూ ధర్మ ప్రచార పరిషత్, దాస సాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తి సంగీత కచేరి, హరికథాగానం, కోలాటాలు భక్తు లను విశేషంగా అలరించాయి.కాగా, పుష్కరిణిలో మే 11న ఐదు చుట్లు, మే 12 ఏడు చుట్లు విహరిస్తూ స్వామివారు భక్తులను కటాక్షించనున్నారు. ఈ కార్యక్ర మంలో పలువురు టిటిడి అధికారులు, ఆలయ ఇన్స్పెక్టర్ ఈశ్వర్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్‌కు దీటైన జవాబు ఇచ్చిన భారత్ జేమ్స్ బాండ్ అజిత్ దోవల్

### మాజీ ప్రభుత్వ సలహాదారుడు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** ఆపరేషన్ సింధూర పేరుతో పాకిస్తాన్ కు భారత్ జేమ్స్ బాండ్ అజిత్ దోవల్ దీటైన జవాబు ఇచ్చారని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మంగళవారం రోజున భారత్ పాకిస్తాన్ తీవ్రవాదుల 9 స్థావరాలపై దాడులు చేయడం అ శిబిరాలను ధ్వంసం చేయడం 100 మంది తీవ్రవాదులు చనిపోవడం జరిగిందన్నారు. జనవాసాల పైన కానీ ఆర్మీ పోస్టులపై కానీ భారత్ దాడి చేయడం లేదని, కానీ పాకిస్తాన్ మన బార్డర్ లో ఉన్న జనవాసాలపై దాడులు చేయడం అలాగే గృహాలు ధ్వంసం కావడం 80 మంది ప్రజలు చనిపోవడం జరిగింది అన్నారు. ఈరోజు మన రాజధాని ఢిల్లీ పైన కూడా రాకెట్లను ప్రయోగించడం మన దగ్గర ఉన్న అత్యున్నత ఎస్ 400 మిస్సైల్ వారి దాడిని అడ్డుకోవడం ఆ శిధిలాలు హర్యానా లో పడటం జరిగింది. పాకిస్తాన్ ఇప్పటికీ మేకపోతు గంభీరాన్ని ప్రకటిస్తూ పాక్ ప్రధాని షావాజ్ షరీఫ్ పాకిస్తాన్ న్యూ క్లియర్ అథారిటీతో చర్చలు జరపడం జరిగింది అన్నారు. పాకిస్తాన్ మొదటి నుండి మా దగ్గర అనుబాంబులు ఉన్నాయి మేము భారత్ .పైన వేస్తాం భారతను బూడిద చేస్తాం అని ప్రగల్ బాలు పలకడం. అందులకు అమెరికా . దక్షిణ కొరియా రష్యా ఇజ్రాయిల్ దీనికి దీటుగా గట్టి వార్నింగ్ ఇవ్వడం జరిగింది. ఒకపక్క బెలుస్తా న్ ఆర్మీ పాకిస్తాన్ ఆర్మీ పై తీవ్ర దాడులు చేసి చాలా పట్టణాలను కైవసం చేసుకోవడం జరిగింది మరోపక్క పిఓకే లో నీ ముస్లింలు భారత్ లో కలవాలని కోరుకుంటున్నారు. నిన్నటి రోజు పాకిస్తాన్ జరిపిన దాడిలో మన తెలుగు తేజం అనంతపురం జిల్లా వాసి మురళి నాయక్ దేశం కోసం వీరమరణం పొందడం యావత్ భారత్ ప్రజలు వీరుడా జోహార్ అని అంటున్నారు. ఆయన త్యాగాన్ని భారత ప్రజలు ఎవరు మరిచిపోలేరని అన్నారు. ఇప్పటి నుండి మన భారత్ పైన తీవ్రవాదులు దాడి చేస్తే వారికి సహకరించిన వారిపై యుద్ధమే చేస్తామని భారత ప్రధాని నరేంద్ర మోడీ గ అన్నారు. త్రివిధ దళాధిపతులు ఆర్మీ మొత్తం దేశం కోసం యుద్ధా నీతితో. పాకిస్తాన్ కు గట్టి బుద్ధి చెబుతుంటే ప్రపంచ దేశాలన్నీ కూడా మన దేశానికి సపోర్టుగా నిలవడం పాకిస్తాన్ ఒక తీవ్రవా ద దేశంగా గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు,

## సింహ వాహనంపై చెన్నకేశవుడు

### స్వామివారి సేవలో తరించిన భక్తులు



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** బ్రహ్మోత్సవాలలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి సింహ వాహనంపై శనివారం సాయంత్రం వెల్లాల పుణ్యక్షేత్రంలో భక్తులకు దర్శనం ఇచ్చారు మంగళ వాయిద్యాలు భక్తుల గోవింద నామస్మరణతో ఈ వేడుక అత్యంత వైభవంగా సాగింది సింహ వాహనం పై సతీ సమేతంగా బయలుదేరిన స్వామివారి ఉత్సవం ఆలయ మాడవీధుల్లో కొనసాగింది బ్రహ్మోత్సవాల్లో మూడవరోజు ఉద యం పల్లకి రాత్రి సింహ వాహన సేవను నిర్వహించారు స్వామివారి సేవ లో ఉభయ దారులు పాలుపంచుకున్నారు ముద్దనూరు మండల వ్యవసా య అధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు అన్నదానానికి విరాళాన్ని అందజేశారు ఇక్కడికి వచ్చిన భక్తులకుశ్రీసంజీవరాయస్వామి కళ్యాణమండపం వద్ద అన్నదానం నిర్వహిం చారు. ఈ ఉత్సవంలో బ్రహ్మోత్సవాల కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి దేవస్థానంమాజీ చైర్మన్ సుంకు గారి రామ సుబ్బారెడ్డి దుద్దేల సూర్యనారాయణ రెడ్డి నరసింహారెడ్డి గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి యన్నం కిషోర్ కుమార్ రెడ్డి భూపాల్ రెడ్డి ఆలయ సీనియర్ అసిస్టెంట్ రామమోహన్ అర్చకులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## భారతదేశ సైన్యానికి సంఘీభావంగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** మైదుకూరు మున్సిపాలిటీ రాయల్ సర్కిల్ నుండి ఆర్టీసీ బస్టాండ్ దగ్గర డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ప్రాణాలు కోల్పోయిన దేశ సైనికులకు నివాళులు అర్పిస్తూ భారత్ - పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో భారత దేశ సైన్యానికి, ప్రభుత్వానికి సంఘీభావంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారి ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో, కాగడాలతో, కొవ్వొత్తులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పుట్టగుండ్లపల్లి తాండా గ్రామం నందు నివాసం ఉండే మన జవాన్ మురళి నాయక్ మన దేశం కోసం వీర మరణం పొందారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశానికి రక్షణ కవచంగా నిలుస్తున్న మన భారత జవాన్లకు మనమందరం సంఘీభావం తెలపాలని అందరికీ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## నేడు గుడిపాడుకు ఎమ్మెల్యే రాక

### మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి రమణారెడ్డి



**దువ్వూరు,మేజర్‌న్యూస్ :** మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదివారం మండలంలోని గుడిపాడు గ్రామానికి వస్తున్నట్లు దువ్వూరు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. శనివారం ఆయన మీడి యాతో మాట్లాడుతూ గుడిపాడు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త తుమ్మల మల్లికార్జున్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగిందన్నారు. ఆ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరపున ఐదు లక్షల రూపాయలు చెక్కును శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ చేతుల మీదుగా అందిస్తున్నట్లు రమణారెడ్డి తెలిపారు. కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఆయన కోరారు.

# కన్నుల పండుగగా బడే గౌస్ పీరా ఖాద్రి స్వామి గందోత్సవం

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు ... వేలాదిగా పాల్గొన్న భక్తజనం



జమ్మలమడుగు మేజర్ న్యూస్: పట్టణంలోని పలగాడీ సెంటర్ లో ఉన్న ఆస్థాన ఏ గౌసియా పీఠాధిపతి సయ్యద్ షా బడే గౌస్ పీరా ఖాద్రి మరియు కుమారులు గురువులు సయ్యద్ షా తాహిర్ పీరాన్ ఖాద్రిల ఆధ్వర్యంలో స్వర్గీయహజరత్ సయ్యద్ షా బడే గౌస్ పీరా ఖాద్రి స్వామి వారి 93వ ఉరుసు మహోత్సవాల సందర్భంగా శుక్రవారం రాత్రి 11 గంటలకు వేలాది మంది భక్తుల నడుమ, సాంస్కృతిక కార్యక్రమాలు, ఫకీర్ల మేళ తాళాలతో అట్టహాసంగా స్వామి వారి గందోత్సవం ఘనంగా నిర్వహించారు. మొదటగా పీఠాధిపతి ఇంటి నందు పకీర్ల మేళతాళాలు, వేలాది మంది భక్తుల నడుమ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పీఠాధిపతి మరియు ఇతర ప్రాంతాల పీఠాధిపతులు, గురువుల ఆధ్వర్యంలో స్వామి వారి అలంకరణకు పవిత్ర గంధం సిద్ధం చేశారు. అనంతరం పట్టణంలోని పుర వీధులలో స్వామివారి పవిత్ర గంధాన్ని మేళ తాళాలు, డప్పు వాయిద్యాలతో ఘనంగా తెల్లవారుజాము వరకు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం తెల్లవారుజామున 04:30 గంటలకు పవిత్ర గంధం ఆస్థాన ఏ గౌసియా బడే మకాన్ వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా పీఠాధిపతి బడే గౌస్ పీరా ఖాద్రి ఆధ్వర్యంలో గురువులు తాహిర్ పీరాన్ ఖాద్రి మరియు వివిధ ఆస్థానాల పీఠాధిపతులు, గురువులు, వేలాదిమంది భక్తులు స్వామివారి పవిత్ర మజారుకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి గందోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి కుమారులు, సోదరులు, బంధువులు, వేలాది సంఖ్యలో భక్తులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# పదవ తరగతి టాపర్స్‌కు వైజిఆర్ ట్రస్ట్ వారి నగదు ప్రోత్సాహక బహుమతులు



సింహాద్రిపురం మేజర్ న్యూస్ వైజిఆర్ ట్రస్ట్ వారి ద్వితీయ వార్షికోత్సవం సందర్భం గా సింహాద్రిపురం మండలంలోని జిల్లా పరిషత్, కేజీబీవీ పాఠశాలలో పదవ తరగతి ఫలితాల్లో వారి పాఠశాలలో ప్రథమ ద్వితీయ మరియు తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు మొదటి బహుమతి 4000 రూపాయలు ద్వితీయ బహుమతి 3000 రూపాయలు తృతీయ బహుమతి 2000 రూపాయలు ప్రోత్సాహ బహుమతులను మండల విద్యాధికారులు మరియు ప్రధాన ఉపాధ్యాయులు వైజిఆర్ ట్రస్ట్ కుటుంబ సభ్యుల చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులను అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ వై శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ట్రస్ట్ విద్యా సేవలను మరింత విస్తృత పరిచి పేద విద్యార్థులకు మరింత చేయుట అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రవిచంద్ర రెడ్డి అంకన్న విజయభాస్కర్ రెడ్డి పద్మనాభ రెడ్డి వైజిఆర్ ట్రస్ట్ విద్యా సేవలను కొనియాడారు. ఇద్దరూ ఇంటర్మీడియట్ విద్యార్థులకు పదివేల రూపాయలు ఆర్థిక చేయూతను అందించారు

# నేటి నుంచి వల్లెల వారిపల్లె నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు

## ప్రధానఅర్చకులు పెంచలయ్య స్వామి





బద్వేల్ మేజర్ న్యూస్..కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు వైశాఖ మాసం ఆరంభంతో నాల్గవ చివరి శని వారం రెండవ శనివారవం శని త్రయోదశి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక తైలాభిషేకం నిర్వహించడం జరిగినది, అదేవిధంగా నేటి నుంచి 13వ తేదీ వరకు శ్రీ స్వయంభు లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా దాతల సహకారంతో ఘనంగా నిర్వహిస్తామని ఆలయ అర్చకులు పెంచలయ్య స్వామి తెలిపారు స్వామివారి బ్రహ్మోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. స్వామి వారి తైలాభిషేకం అభిషేకం పూజాది కార్యక్రమాల అనంతరం స్వామివారు నిజరూపం లో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగినది, నిజరూపం లో స్వామి వారిని దర్శించుకోవడం వలన చీడ,పీడ,గ్రహ దోషాలు తొలగిపోయి,పూర్వజన్మ పాపకర్మలు,అనారోగ్య సమస్యలు,ఋణ బాధలు, దీర్ఘకాలిక సమస్యలు తొలగిపోయి అనుకున్న పనులు సకాలంలో నెరవేరుతాయని ప్రగాఢ నమ్మకం, నవ గ్రహాలన్నీ కూడా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆధీనంలో ఉండడం చేత స్వామివారిని ఎన్నిసార్లు దర్శించుకుంటే మనకు అంత ఉన్నటువంటి నవగ్రహ దోషాలు, ఋణ విమోచన ఉంటుది అని అందులోనూ శని త్రయోదశి రోజున దర్శించుకోవడం వలన మనకు ఎంతో మేలు జరుగుతుందని వేద పండితులు వారు తెలియజేశారు,11 నుంచి 13 వరకు జరిగే స్వామి వారి బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి సంపూర్ణ ఆశీర్వచనం కరుణాకటాక్షం స్వీకరించవలసి నదిగా ఆలయ ప్రధాన అర్చకులు తెలియజేశారు, తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది అన్నదాన కైంకర్యం కు సహకరించిన వారు చెన్నవరం గ్రామానికి చెందిన కీ"శే" పొదిలి పెంచలయ్య ధర్మపత్ని నాగమ్మ వీరి కుటుంబ సభ్యులు,ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ ప్రజలు పాల్గొని స్వామి వారి అన్న ప్రసాదాన్ని భక్తులు ఆరగించారు.

# ఘనంగా ప్రారంభమైన శ్రీ మోక్షనారాయణ స్వామి వారి బ్రహ్మోత్సవాలు

## ఆలయ ప్రధాన అర్చకులు కాశీభట్ల సాయినాథ్ శర్మ



కమలాపురం మేజర్ న్యూస్ కమలాపురం మండల పరిధిలోని రామాపురం పుణ్యక్షేత్రం లో శ్రీ మహాలక్ష్మి సమేత మోక్షనారాయణ స్వామి శ్రీ వల్లి దేవసేన సమేత ద్వికందర షణ్ముఖ సుబ్రమణ్య స్వామి శ్రీ సంజీవిని మూలిక సహిత వీరాంజనేయ స్వామి వార్ల బ్రహ్మోత్సవాలు ఆలయ ప్రధాన సేవకులు శ్రీ మతి శ్రీ కాశిభట్ల సాయినాధ్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమాయ్యాయి.. శనివారం నుండి 14.వరకు బ్రహ్మోత్సవాలు జరగ నున్నాయి. మొదటి రోజులో భాగంగా గణపతి పూజతో ప్రారంభమయ్యాయి... సాయంత్రం ద్వాజరోహనం అగ్ని ప్రతిష్ట ఇద్దరు స్వామి వార్ల మాడ వీధుల ఊరేగింపు కార్యక్రమం జరగ నుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేసారు.. ప్రతి రోజు అన్నదాన సేవ కార్యక్రమం జరుగుతుంది చుట్టుపక్కల గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఆలయ అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు

# కస్తూరిబా గాంధీ బాలికల జూనియర్ కాలేజీ నూతన భవనానికి భూమి పూజ

కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడు. మండల పరిధిలోని పెండ్లిమర్రి సమీపంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందు జూనియర్ కాలేజీ నూతన భవన నిర్మాణానికి శనివారం బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుమారుడు కోనిరెడ్డి రితీష్ కుమార్ రెడ్డి భూమి పూజ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సందర్భంగా రితీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కలసపాడు మండలం కస్తూరిబా గాంధీ బాలికల జూనియర్ కాలేజీ నూతన భవన నిర్మాణం కొరకై సోషల్ వెల్ఫేర్ నిధులు ద్వారా కోటి 30 లక్షలు నిధులు మంజూరు అయ్యా యని తెలియజేశారు అనంతరం బాలికల కళాశాలలో వంట గదిని తనిఖీ చేసి భోజనాన్ని పరిశీలించారు తరువాత ఇంటర్మీడియట్ చదువుతున్న బాలికలతో కొంతసేపు ముచ్చటించి వారి స్కూలు బాగోగులు అడిగి తెలుసుకున్నారు కళాశాల ప్రిన్సిపాల్ రెడ్డి జ్యోతి రితీష్ కుమార్ రెడ్డి తో మాట్లాడుతూ కళాశాలలో త్రాగునీటి కొరకై పంచాయతీ బోరు ద్వారా వాటర్ సదుపాయం కల్పించమని గ్రౌండ్లో పెద్ద పెద్ద బండరాల్లు ఉన్నాయని అవి యంత్రాల ద్వారా తొలగించే ఏర్పాటు చేపించమని ఆమె తెలియపరిచారు ఈ సమస్యలన్నిటిని వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని ఆమెకు రితీష్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న కస్తూరిబా గాంధీ బాలికల కళాశాల జిల్లా ప్రాజెక్టు ఆఫీసర్ నిత్యానంద



రాజు బద్వేల్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ సాధనకారి రంతు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గోపవరం వెంకటరామిరెడ్డి ఉపాధ్యక్షుడు పట్టాభిరామిరెడ్డి ఎగువసగిలేరు నేటి సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి చిన్న రంగారెడ్డి లింగారెడ్డి పల్లె నాయకులు మస్తాన్ రామాపురం రసూల్ తెల్లపాడు రోషి రెడ్డి తంబళ్లపల్లె మాజీ సర్పంచ్ రసూల్ డీలర్ దాదా హయత్ కాశి నాయన మండల నాయకుడు హెూండా రవీంద్రారెడ్డి ఉప్పులూరు యువ నాయకుడు పోలిరెడ్డి ఎర్ర సాల కృష్ణారెడ్డి కలసపాడు యువ నాయకుడు శ్రావణ్ కుమార్ రెడ్డిస్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ ఓబులాపురం రాధా స్థానిక నాయకులు నాగిరెడ్డి వెంకటరామిరెడ్డి. టిడిపి కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు

# త్యాగరాజు ఆలయ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలు



వేంపల్లె, మేజర్ న్యూస్: స్థానిక గాండ్ల వీధిలో (ఆర్టీసీ బస్టాండ్ పక్కన) వెలసిన త్యాగరాజు నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలు శనివారం నుంచి ప్రారంభమై నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సాయంత్రం అఖండ దీపారాధన, కలశ స్థాపన, మహా గణపతి పూజ కార్యక్రమాలు నిర్వహించారు, మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. నేడు 11న ఆదివారం ప్రాతక్కాల పూజలు, విగ్రహ శుద్ధి, దీక్ష హెూమాలు, విగ్రహాలు నేల తాళాలతో పురవీధుల గుండా గ్రామోత్సవం, 12న విగ్రహ ప్రాణ ప్రతిష్ట, మహా పూర్ణాహుతి, కుంభాభిషేకం జ్వాలా దర్శనం, గో దర్శనం తదితర కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుం దన్నారు. సాయంత్రం ఐదు గంటల నుండి ఏడు గంటల వరకు ఉర్దూ షాది ఖానా కళ్యాణం మండపంలో గొప్ప నాదస్వర కచేరి ఉంటుందని తెలిపారు.

## సింధూర్ ఆపరేషన్‌తో పాక్ ఉగ్రవాదులకు వణుకు

### వైఎస్ఆర్సిపి మండలాధ్యక్షుడు తమ్మిశెట్టి బాలయ్య



ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్: పహోల్గాం ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా భారత ప్రభుత్వం నిర్వహించిన సింధూర్ ఆపరేషన్ ద్వారా పాకిస్తాన్లో తలదాచుకుంటున్న స్థావరాలను ధ్వంసం చేయడం భారతదేశ ప్రజలందరూ సంతోష పడుతున్నారని వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు, జడ్పిటిసి సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య అన్నారు అన్నారు. శనివారం ఆయన తన కార్యాలయం లో విలేకరులతో మాట్లాడుతూ ఈ ఆపరేషన్ ద్వారా దాదాపు 30 మంది ఉగ్రవాదులను హతమార్చడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భారతదేశం వైపు కన్నెత్తి చూడాలంటే ఉగ్రవాదులు భయపడే విధంగా భారత ఆర్మీ ఎంతో చాకచక్యంగా వ్యవహరించిందని అన్నారు. పాకిస్తాన్ పౌరులకు నష్టం కలగకుండా కేవలం ఉగ్రవాదుల స్థావరాలనే లక్ష్యంగా చేసుకొని దాడి చేయడంలో భారత దేశ ఆర్మీ ఎంతో నైపుణ్యత ప్రదర్శిం చిందని చెప్పారు. భారత్ దేశం అనవసరంగా ఏ దేశంపై కూడా దాడి చేయదని ఒకవేళ ఎవరైనా భారతదేశంపై దాడికి ప్రయత్నం చేస్తే తగిన గుణపాఠం చెబుతుందని తెలిపారు. భారత తరాలకు ఆదర్శప్రాయంగా భారతదేశం నిలుస్తోందని అన్నారు. భారత త్రివిధ దళాలలో కుల,మత వివక్ష లేకుండా కేవలం భద్రత కోసం ప్రాణాలు తెగించి పోరాటం చేయడం గర్వకారణం అన్నారు.

## ఘనంగా మారమ్మ తల్లి పదో వార్షికోత్సవం

సింహాద్రిపురం మేజర్ న్యూస్ సింహాద్రిపురం మండలంలోని రావుల కొలువు సమీపాన వెలసిన మారమ్మ తల్లి పదవ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు ఈ వారసత్వం పురస్కరించుకొని అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులకు తీర్థ ప్రసాదం అందించారు రాత్రి కోలాటం నిర్వహించారు అలాగే నేడు అమ్మవారికి బోనాల సమర్పణ ఇస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు



## వీర మరణం పొందిన మన తెలుగు బిడ్డ



జమ్మలమడుగు మేజర్ న్యూస్: భారత్,పాక్ మధ్య ఉద్రిక్తత వల్ల యుద్ధ భూమిలో పోరాడుతూ వీర మరణం పొందిన మన తెలుగు బిడ్డ “జవాన్ మురళి నాయక్” కు కడప జిల్లా వైసిపి మున్సిపల్ ప్రెసిడెంట్ వల్లంభాయ్ హృషికేశవరెడ్డి ఆధ్వర్యంలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి, గిరిధర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ముల్లా జానీ, మైలవరం పెద్దముడియం మండల నాయకులు మొదలగువారు పాల్గొన్నారు.



## యుద్ధంలో వీరమరణం పొందిన మురళి

ముద్దనూరు మేజర్ న్యూస్ : పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్ధంలో వీరోచితంగా పోరాడిన తెలుగు బిడ్డ, ఇండియన్ ఆర్మీ జవాన్ మురళి వీర మరణం పొందారని ముద్దనూరు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి కొనియాడారు. ఈ సందర్భంగా పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో వీర జవాన్ మురళి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొప్పాయి డయాబెటిస్ రోగులకు అమృతం

### రక్తంలో షుగర్ లెవెల్స్ అదుపులో ఉంచుకోవచ్చు



దువ్వూరు, మేజర్ న్యూస్ : ప్రస్తుత కాలంలో డయాబెటిస్ మహమ్మారి విజృంభిస్తోంది. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా.అందరూ మధుమేహం బారి న పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యంగా ఉండేందుకు చర్యలు తీసుకోవడం చాలా మంచిది. అయితే డయాబెటిస్ లో కొన్ని చిట్కాలు పాటించడం ద్వారా రక్తంలో షుగర్ లెవల్స్ ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. ప్రస్తుత కాలంలో డయాబెటిస్ మహమ్మారి విజృంభిస్తోంది. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరూ మధుమేహం బారిన పడుతు న్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యంగా ఉండేందుకు చర్యలు తీసుకోవడం చాలా మంచిది. అయితే డయాబెటిస్ లో కొన్ని చిట్కాలు పాటించడం ద్వారా రక్తంలో షుగర్ లెవల్స్ ను కంట్రోల్ లో ఉంచుకోవచ్చు. మధుమేహం ఉన్న వారికి బొప్పాయి పండు అమృతంలా పనిచేస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. డైలీ బొప్పాయి పండు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి..? వైద్యనిపుణులు ఏం చెబుతున్నారు.? బ్లడ్ షుగర్ నియంత్రణకు బొప్పాయి ఎలా సహాయపడు తుంది ఈ వివరాలను తెలుసుకోండి. ఉదయం ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వల్ల జీర్ణవ్యవస్థ సజావుగా పనిచేయడానికి సహాయపడుతుంది. పపైన్ ఎంజైమ్ ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. ఇది ప్రేగు కదలికలను మెరుగుపరుస్తుంది. వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్ళడానికి అనుమతిస్తుంది. ఇది శరీరం సహజంగా శుభ్రపరిచే ప్రక్రియకు మద్దతు ఇస్తుంది. రోజంతా ఉత్సాహంగా ఉండటానికి మీకు సహాయపడుతుంది. తిన్న తర్వాత కడుపు నిండినట్లు లేదా బరువుగా అనిపించడం వంటి సమస్యలతో మీరు ఇబ్బంది పడుతుంటే, బొప్పాయి తినడం వల్ల దానికి గొప్ప పరిష్కారం లభిస్తుంది. బొప్పాయిలో ఉండే పపైన్ అనే ఎంజైమ్ మనం తినే ఆహారంలోని ప్రోటీన్లను సులభంగా జీర్ణం చేసుకోవడానికి సహాయపడుతుంది. ఫలితంగా, ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. కడుపులో అసౌకర్యం తగ్గుతుంది. బొప్పాయితో రోజును ప్రారంభించడం వల్ల మలబద్ధకం, ఆమ్లత్వం వంటి సమస్యలు తగ్గుతాయి. ఖాళీ కడుపుతో బొప్పాయి తినడం వల్ల జీర్ణవ్యవస్థ శుభ్రపడి ఆరోగ్యంగా ఉంటుంది. బొప్పాయిలో చర్మానికి అవసరమైన అనేక పోషకాలు ఉన్నాయి. బొప్పాయిలో విటమిన్ సి. బీటా-కెరోటిన్, శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి చర్మాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. దీర్ఘకాలంలో, చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. బొప్పాయిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. దీన్ని ఒకసారి తినడం వల్ల రోజుకు సిఫార్సు చేసిన దానికంటే ఎక్కువ విటమిన్ సి లభిస్తుంది. ఇది శరీరాన్ని వ్యాధుల నుండి రక్షిస్తుంది. మీకు అనేక వ్యాధులు ఉన్నప్పటికీ ఆరోగ్యంగా ఉండటానికి ఇది సహాయపడుతుంది. బొప్పాయిలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు దాగున్నాయి. ఇందులో ఫోలేట్, పొటాషియం, ఫైబర్ వంటి ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి.. ఇవి రక్తపోటు కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా, బొప్పాయిలోని శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు శరీరంలో మంటను తగ్గించడమే కాకుండా కాలేయాన్ని పునరుజ్జీవింపజేస్తాయి. మీరు తరచుగా అలసిపోయినట్లు అనిపిస్తే, బొప్పాయి తినడం సహజమైన, ప్రభావవంతమైన నివారణ. ఇది తక్షణ శక్తిని అందిస్తుంది.. మిమ్మల్ని ఉత్సాహంగా ఉంచు తుంది. బొప్పాయి తియ్యగా ఉన్నప్పటికీ, దాని గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. దీని అర్థం ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచదు. దీనివల్ల మీరు చాలా సేపటి నుండి తింటున్నట్లు అనిపిస్తుంది. మధ్యాహ్నం ఆకలిగా అనిపించినప్పుడు బొప్పాయి తినడం వల్ల వెంటనే ఆకలి తగ్గి తినాలనే కోరిక తగ్గుతుంది. ఖాళీ కడుపుతో అన్ని పండ్లను తినడం మంచిది కాదు. బొప్పాయి మృదువుగా ఉండటం వల్ల సులభంగా జీర్ణమవుతుంది. కడుపు సమస్యలు ఉన్నవారికి కూడా ఇది అనుకూలంగా ఉంటుంది. బొప్పాయి తినడం వల్ల ఉబ్బరం వంటి అసౌకర్యాలు తగ్గుతాయి. ఉదయం నిద్ర లేవగానే ఖాళీ కడుపుతో పండిన బొప్పాయి పండు తినండి. టీ తాగే ముందు లేదా మరేదైనా తినే ముందు కనీసం 30 నిమిషాల గ్యాప్ ఇవ్వాలి. ఇది శరీరానికి అవసరమైన శుభ్రపరచడం.. జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఈ విధంగా బొప్పాయి తినడం వల్ల ఆరోగ్యంపై సానుకూల ప్రభావం ఉంటుంది.

## తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తాం

### కొత్త బోర్లు ఏర్పాటు చేసి సమస్యని అధిగమిస్తాం : సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు



వేంపల్లె, మేజర్ న్యూస్ స్థానిక పంచాయతీ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో తలెత్తిన తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తామని సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు అన్నారు. శనివారం సర్పంచ్ చాంబర్ లో ఆయన వార్డు సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు తమ పరిధిలోని వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ వేంపల్లె పంచాయతీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో ఏ సమస్య ఉన్నా వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రస్తుతం వేసవి రీత్యా నెలకొన్న తాగునీటి సమస్యను డిస్ట్రిక్ మినరల్ ఫండ్(డిఎంఎఫ్) ద్వారా కొత్త బోర్లను ఏర్పాటు చేసి ఆ సమస్యను అధిగమిస్తామన్నారు. ఎండలు తీవ్రంగా కావడం, తాగునీటి బోర్లు ఎండిపోయి సమస్య తలెత్తిందని, వీటిని అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అలాగే ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ జూ.అసిస్టెంట్ హరికృష్ణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రపంచం చూపు ప్రకృతి వ్యవసాయము వైపు

లింగాల మేజర్ న్యూస్:- లింగాల మండలంలోని కామసముద్రం, ఇంటి ఓబయపల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా పిఎండిఎస్ పైన రైతులకు అవగాహన కల్పిస్తూ గ్రామస్థాయి ర్యాలీలు ఉత్తమ రైతులకు సన్మానాలు చెయ్యడం జరిగిందన్నారు. డివిజన్ ఎంటి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం పైన రైతులకు అవగా హన కల్పించడం జరిగింది. రసాయనాలు వాడడం వలన భూమిలో ఉన్న పోషకాలని నశించి పోవడం జరిగింది. భూమి సారాన్ని కోల్పో యి నిస్సారం అయిపోవడం జరుగుతుందన్నారు. పురుగులు తెగుళ్లకు విపరీతమైన విషపూరితమైన మందులు పిచికారి చేయడం వలన అవి మనము తినే ఆహార రూపంలో మనం తీసుకోవడం వలన ఆరోగ్యం దెబ్బతినడం జరుగుతుందని ప్రతి ఒక్క రైతు తెలుసుకొని ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరించి ఆరోగ్యకరమైన ఆహారాన్ని మనకు, ప్రపంచానికి అందించాలని పెట్టుబడిని తగ్గించుకుని దిగుబడులు పెంచుకోవాలని భూమిని సారవంతంగా పెంచుకోవడం కోసం పిఎం డిఎస్ నవ ధాన్యాలు ఖాళీగా ఉన్న భూములు విత్తుకొవాలి వాటి ద్వారా భూమికి కావాల్సిన పోషకాలను వాటి వీర్ల ద్వారా ప్రధాన పంటకు అందిస్తాయని ఆయన అన్నారు. ఇందులో భాగంగా రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యూనిట్ ఇంచార్జ్ జయనాయక్, మోడల్ మేకర్స్ రాము, యామినీ లత, ఎన్ఎఫ్ ఇన్ జోసఫ్, ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, వెలుగు సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



# వీరమరణం పొందిన మురళి నాయక్ త్యాగం మరువలేనిదని

## వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి వైకాపా నాయకులు నివాళులు



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోని పాత ఎమ్మెల్యే కార్యాలయం సమీపంలో శనివారం వీర జవాన్ భారతమాత ముద్దుబిడ్డ మురళి నాయక్ చిత్రపటానికి మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, నూర్ భాషా సంఘం అధ్యక్షుడు రసూల్, వైకాపా ఉపాధ్యక్షులు పార్నపల్లె కిషోర్, మాజీ డైరెక్టర్ అంబకపల్లె నారాయణస్వామి, జెసిఎస్ ఇంచార్జ్ చంద్రమౌళి లు మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్య సాయి జిల్లాకు చెందిన జవాన్ మురళి నాయక్ యుద్ధభూమిలో ప్రాణాలు కోల్పోయిన వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని వారన్నారు. దేశభద్రతలో తన ప్రాణాలను ఫణంగా పెట్టి వీరమరణం పొందిన మురళి నాయక్ త్యాగాన్ని మరువలేనిదని వారన్నారు. ఆయన చూపిన ధైర్య, సాహసాలు దేశానికేగర్వ కారణమని వారన్నారు. దేశం కోసం మురళి నాయక్ వీర మరణం పొందారు అన్నారు. అంతకుముందుగా మురళి నాయక్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తులు వెలిగించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.మురళి నాయక్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోడి రమణ, బొగ్గిటి పురు షోత్తం, రాము, మల్లికార్జున, వైకాపా నాయకులు పద్మనాభ రెడ్డి, బాల అశ్వర్థ రెడ్డి, రవి, సోపాల వీర, గంగిరెడ్డి, ఈశ్వరయ్య, శ్రీరాములు, ఎరుకల సంఘ అధ్యక్షుడు చెన్నకేశవులు, కనక, రాయుడు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

## సైనికులు విజయంతో నిలవాలి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ భారతదేశ పౌరుల కోసం తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా రాత్రింబవళ్లు శత్రుదేశ ఉగ్ర స్థావరాలపై అహర్నిశలు శ్రమిస్తూ బీకర యుద్ధం చేస్తున్న సైనికులు విజయంతో నిలవాలని పోరుమామిళ్ల బిజెపి మండల అధ్యక్షులు నారిశెట్టి నాగేంద్ర ఆధ్వర్యంలో కొబ్బరికాయ సమర్పించి అర్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓ బి సి మోర్చా నారోజు రమణాచారి, అసెంబ్లీ కో కన్వీనర్ పల్లెం శెట్టి పండరి,మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు పోకల బ్రహ్మయ్య, మండల మాజీ ప్రధాన కార్యదర్శి వంకదారి జయరాం,జనసేన నాయకులు నగిరి రమణ, తమ్మిశెట్టి రమణ, బొల్లు వెంకట సుబ్బయ్య,పాత కడప సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు

# బద్వేల్ డిపో నుండి విజ్ఞాన విహారయాత్రలకు ప్రత్యేక బస్సులు



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, విజ్ఞాన విహార యాత్రబద్వేల్ డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు నడుపుతుందనివిద్యాసంస్థలు,ప్రజలు,విద్యార్థులు,భక్తులు సద్వినియో గం చేసుకోవాలని బద్వేలు డిపో మేనేజర్ నిరంజన్ తెలిపారు.ఆయన పోరుమామిళ్ళలోని ఆర్టీసీబస్టాండ్‌ను పరిశీలిం చారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లా డుతూబద్వేల్ డిపో నుండి ఈనెల 18 వ తేది ఆదివారము ఉదయం 06.59 నిమిషములకు శ్రీహరికోట శ్రీశాట్-1బి రాకెట్ ద్వారాపీఎస్ఎల్ వి - సి61 ఉపగ్రహాన్నినండీ రాకెట్ ప్రయోగించనున్నారు.దీన్నిసందర్భిం చుటకు 17 రాత్రి10 గంటలకి ఎక్స్ ప్రెస్ నునడుపుతున్నామనిఒక్కొక్క రికి టికెట్ ధర బద్వేల్ నుండి.800 రూపాయలు ఉందన్నారు. ఉదయం 6.59 గంటలకు రాకెట్ లాంచింగ్ చూసిన తరువాత పరిసర ప్రాంతాలైన. సూళ్ళూరు పేట అమ్మవారి గుడి (చెంగాలమ్మ గుడి),పులిఖాట్ సరస్సు. నేలపట్టుపక్షుల నివాసక్షేత్రం, పెంచలకోన కూడాచూపుతామన్నారు.ఇస్రో స్లాట్ బుకింగ్ కొరకువిద్యా సంస్థల నుండి రిజిస్ట్రేషన్ విద్యార్థుల ఆన్లైన్ రిజిస్ట్రేషన్ కొరకు మీ విద్యా సంస్థనుండివచ్చేవారివిద్యార్థిని, విద్యార్థి, టీచర్లు/లెక్చరర్లు/ హెడ్మాస్టర్లు, విద్యాసం స్థల కరస్పాండెంట్లు ఆధార్ కార్డులుజిరాక్స్ మాకు ఇవ్వాలని కోరారు. ఎంచలకోన స్వయంభు శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి వారి బ్రహ్మోత్సవములను పురస్క రించుకుని 10వతేది శనివారం నుండి 12 వతేదిసోమవారం వరకు గంట గంటకు బద్వేలునుండిప్రత్యేకబస్సు లు పెంచలకోనకు నడుపబడుతాయన్నారు. అదేవిధంగాఈనెల17తేదీశుక్రవారం రాత్రి 8 గంటలకు బయలు దేరి వివిధ ప్రదేశాలుచూసుకొనిమైసూరు ప్యాలెస్ విహార యాత్ర బస్సును నడుపుతున్నామని 19వతేది ఆదివారం ఉదయంబద్వేలకు చేరుతుం దన్నారు. ఇందులోబృందావన్ గార్డెన్స్ (మ్యూజికల్ లైట్ షో), చామరాజేంద్ర జూలాజికల్ పార్క్,శాండ్ మ్యూ జియం, మహారాజా ప్యాలెస్, సెలెబ్రిటీవక్స్, మ్యూజియంలు చూపడుతుందన్నారు.ఇందులోఒక్కొక్క రికి 1800 రూపాయల టికెట్ చెల్లించాలని కోరారు.ప్రతిఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,వివరాలకు మరిన్ని వివరాల కు 9959225779 సంప్ర దించాలని కోరారు.

# మురళి నాయక్ యువతకు స్ఫూర్తి

## మురళి నాయక్ చిత్రపటానికి ఘననివాళి



కమలాపురం మేజర్ న్యూస్ దేశ ప్రజల ప్రాణ రక్షణ కోసం యుద్ధ భూమిలో తన ప్రాణాల అర్పించిన వీర జవాన్ మురళి నాయక్‌కు వైసిపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు ఈ సందర్భంగా మండల కన్వీనర్ ఉత్తమ రెడ్డి మాట్లాడుతూ భారత్ పాక్ మధ్య తలెత్తిన ఉద్రిక్తలో జరుగుతున్న పోరాటంలో భారత దేశ ప్రజల తరఫున ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా జమ్మూ కశ్మీర్ యుద్ధ భూమిలో పోరాడుతూ మన రాష్ట్రానికి చెందిన మురళి నాయక్ వీరమరణం పొందడని. ఆయన తెలిపారు శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం గడ్డం తాండ పంచాయతీ కల్లి తాండా గ్రామానికి చెందిన మురళి నాయక్ చూపిన ధైర్య, సాహ సాలు రాష్ట్రానికే గర్వకారణం అని కొనియాడారు అయన ఆత్మకు శాంతి కలగాలి. వారి కుటుంభానికి దేవుడు తోడు ఉండాలని కోరుకుంటు కమలాపురం మండల వైఎస్ఆర్సీపీ నాయకుల అద్వర్యంలో మురళీ నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నీవాళ్ళు అర్పించారు కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు

# డీఎస్సీకి ఆన్లైన్లో ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ సంచాలకుల విజయవాడ వారి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ బీసీ స్టడీ సర్కిల్ కడపలో మెగా డీఎస్సీ పరీక్షల కొరకు ఆన్లైన్ ద్వారా ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు శైలజ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా సంచాలకులు రాజ్యలక్ష్మి గారి ఆదేశాల మేరకు ఉచిత శిక్షణన శిక్షణకు ఈ నెల 10 నుండి దరఖాస్తులు స్వీకరించబడతాయి అన్నారు. ఆన్లైన్ ఉచిత శిక్షణకు దరఖా చేసుకునేవారు పరీక్షలో అర్హత సాధించిన మార్కుల పత్రం కుల దృవీకరణ పత్రం ఆధార్ కార్డు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరిచి ఓల్డ్ రిమ్స్ గల బీసీ భవన్ నందు దరఖాస్తు ఫారాలు అందజేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ ఎవరైనా కూడా దర ఖాస్తు చేసుకోవచ్చన్నారు వివరాలకు 9849919221, 9966418572

# అంధుల ఆశ్రమంలో అన్నదానం



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలోని అందుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. పాత్రికేయుడు గుంట కృష్ణ కుమార్ (కిట్టు) తండ్రి విశ్రాంతి ఉపాధ్యాయుడు గుంట వెంకటసుబ్బయ్య నాలుగో వర్ధంతి సందర్భంగా శనివారం అందులో ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. తన తండ్రి కూడా సామాజిక సేవ చేసుకుంటూ ఉపా ధ్యాయ వృత్తిలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా అన్నదాన కార్యక్రమం చేసినట్లు కుమారుడు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు గుంట విజయమ్మ, మధుసూదన్, ఉన్నారు.

# హనుమాన్ జయంతి ఉత్సవాలకు మహేశ్వర్ రెడ్డికి ఆహ్వానం

## ఈ నెల 19 వ తేదీ నుండి 22 వరకు హనుమాన్ జయంతి వేడుకలు





చక్రాయపేట మేజర్ న్యూస్: మారేళ్లమడక గ్రామంలో వెలసిన శ్రీ గండి వీరాంజనేయ స్వామి పుణ్యక్షేత్రం నందు ఈనెల 19 నుండి 22వ తేదీ వరకు జరుగు హనుమాన్ జయంతి ఉత్సవాలు జరగనున్నట్లు ఆలయ ఈవో వెంకటసుబ్బయ్య శనివారం ఒ ప్రకటనలో తెలిపారు.శనివారం తెలుగుదేశం పార్టీ మండల ఇంచార్జ్ మహేశ్వర్ రెడ్డిని గండి క్షేత్రం అసిస్టెంట్ కమిషనర్ వెంకటసుబ్బయ్య మాజీ చైర్మన్ కల్లూరి వెంకటస్వామి లు నాగులగుట్ట పల్లెలోని ఆయన నివాసం లో కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. ఈవో వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ 19వ తేదీ సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ, అనుజ్ఞ విస్వేక్షణ, ఆరాధన, వాసుదేవ పుణ్యాహవాచనము రక్షాబంధన ధారణ రిత్విక్వరుణం గ్రహణం వాస్తు హెూమం గోష్టి కార్యక్రమల తో ప్రారంభమై చివరి రోజు 22వ తేదీ నాడు ఉదయం త్రికాల ఆరాధన, పంచసూక్త హెూమం, మన్యుసూక్త హెూమం, ఆంజనేయస్వామి మూలమంత్ర హెూమం, సుదర్శన హెూమం, మహా పూర్ణాహుతి, సోమకుంభ ఉద్వాసన, సోమ కుంభ ప్రోక్షణ ,మహా స్వప్న తిరుమంజనం,గోష్టి, తీర్థప్రసాద వినియోగల తో హనుమాన్ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగనున్నట్లు తెలిపారు. హనుమాన్ జయంతి రోజు భక్తాదులందరికీ ఉదయం 9 గంటల నుండి అన్న ప్రసాద వితరణ జరుగునున్నట్లు ఈఓ వెంకటసుబ్బయ్య తెలిపారు.

# ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలి

## భా.జ.పా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్



వేంపల్లె, మేజర్ న్యూస్: పాకిస్తాన్ మన దేశంలో పహాల్గామ్ లో చేసిన ఉగ్రదాడికి ప్రతిచర్యగా భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధుర్ విజయవంతం కావాలని స్థానిక బీజేపీ నాయకులు, విశ్రాంత అర్మీ ఉద్యోగులు వేంపల్లి ఆంజనేయ స్వామి దేవస్థానం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భాజాపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచానికి పెను ముప్పుగా మారిన ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కవ్వింపు చర్యల కారణంగా పహాల్గామ్ లో మన వారు చనిపోయారని అన్నారు. దానికి ప్రతీకారంగా మన భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధుర్ పేరుతో పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై దాడి చేసి వంద మంది ఉగ్రవాదులను చంపడం జరిగిందని అన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ ఆర్టికల్ 370 రద్దుచేసి న సందర్బంలో మన దేశ అభివృద్ధి ని చూసి ఓర్వలేక పాకిస్తాన్ ఉగ్రదాడులకు పాల్పడిందని అన్నారు. పాకిస్తాన్ మనదేశ పౌరులను చంపినా మనదేశ సైనికులు ఆ దేశంలోని సామాన్య ప్రజలను చంపకుండా కేవలం ఉగ్రవాదులను మాత్రమే మట్టు బెట్టారని చెప్పారు. ఉగ్రవాదాన్ని రూపుమాపెందుకు దేశప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న కృషి అమోఘమైనదిఅన్నారు. సత్యసాయిజిల్లాకు చెందిన జవాన్ మురళినాయక్ మృతిబాధాకరమనిఅన్నారు. దేశంలోని అన్నిపార్టీలతోసహా అన్నివర్గాలప్రజలు ఆపరేషన్సింధుర్ కు మద్దతుగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మాజీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు బొమ్మిరెడ్డి లక్ష్మిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు పి. సుస్మా, మండల శాఖ అధ్యక్షుడు ఎం .ఈశ్వర్ రెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్ కుమార్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవి యాదవ్, దేశం గోపీనాథ్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, కంతూరి వెంకటేష్, లక్ష్మినారాయణ, సురేష్ ,విశ్రాంత ఉద్యోగులు అనిల్, మస్తాన్,శివయ్య, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# నీటి సరఫరా ఇలాగేనా?

కడప రూరల్ మేజర్ న్యూస్: నగర పరిధిలోని తిలక్ నగర్ రామాలయం వద్ద ప్రజలకు నీరు అందించేందుకు బోరు బావిని ఏర్పాటు చేసి, కుళాయిలను ఏర్పాటు చేశారు. అయితే సంబంధిత నీటి సరఫరా అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా నీరు వృధా అవుతోంది. ప్రధాన పైపు లీకేజీ వల్ల పూర్తిగా నీరు నిలిచి, తిరిగి బోరుబావిలోకి నీరు చేరుతోంది. నెలల తరబడి నీరు వృధా అవుతున్నా ఎవ్వరూ పట్టించుకోవడంలేదని స్థానిక మహిళలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా లీకేజీని నియంత్రించి, కుళాయిలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# అగ్ని వీర్ సైనిక నియామకాల్లో నిబంధనలు సడలించాలి

## మే 12న వైయస్ షర్మిల రెడ్డి కడప జిల్లా పర్యటన రద్దు

## డిసిసి అధ్యక్షురాలు విజయ జ్యోతి



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు విజయ జ్యోతి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. మొట్టమొదట సింధూర్ యుద్ధంలో అమరులైన మురళి నాయక్ ఫోటోకు కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. తదుపరి విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో యుద్ధ వాతావరణం కలగడానికి పహల్గాం ప్రాంతంలో మరణించిన పర్యాటకులను గుర్తు చేస్తూ, ఆరోజు అమాయకులైన వారి ప్రాణాలు కోల్పోవడానికి, ఈరోజు యుద్ధం వలన వీర జవాన్ల ప్రాణం కోల్పోవడానికి కారణం ఆ ప్రాంతంలో సరైన భద్రత ఏర్పాట్లు లేకపోవడమే కారణం అన్నారు. అగ్ని వీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ పెన్షన్ తదితర లబ్ధిలు లేకుండా చేపట్టడం వలన యువత ఆర్మీలో చేరేందు కు ఉత్సాహం చూపకపోవడం వల్ల సైనికుల కొరత ఉందని అన్నారు. దాదాపు 1,85,000 మంది సైనికుల కోరుతున్నట్లు సమాచారం. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల వలన సామాన్య ప్రజలు జీవించలేని పరిస్థితి ఉందన్నారు. అగ్ని నియామకంలో నిబంధన సవరించి గతంలో మాదిరిగా నియామకాలు జరిపినట్లైతే యువకుల ముందుకు వస్తారని తద్వారా యువతకు దేశ సేవ చేసే అవకాశం, దేశభద్రత కు ఇబ్బందులు లేకుండా ఉంటుందని విజయ జ్యోతి అన్నారు.

**సంవిధాన్ బచావో అభియాన్ కార్యక్రమాలు రద్దు**

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు మే నెలలో జరగవలసిన 40 రోజుల కార్యక్రమం దేశవ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా, నియోజకవర్గాల, వారీగా మండల గ్రామస్థాయిలో జరగవలసిన కార్యక్రమాలు రద్దు అయినట్లు విజయ జ్యోతి తెలిపారు. వైయస్ షర్మిల రెడ్డి కడప జిల్లా పర్యటన రద్దు మే 12వ తేదీ కడప జిల్లా పర్యటనను వైయస్ షర్మిల రెడ్డి ప్రస్తుత పరిస్థితుల రీత్యా రద్దు చేసుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయం, విజయవాడ నుండి సమాచారం అందిందని విజయ జ్యోతి తెలిపారు.

# సైనికులు, దేశ నాయకత్వం కోసం ప్రత్యేక పూజలు

## జనసేనపార్టీ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్



వేంపల్లె, మేజర్ న్యూస్: తమ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు సైన్యానికి, దేశ నాయ కత్వానికి బలం తోడవ్వాలని కోరుతూ కర్నూలులోని శివాలయంలో జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత, ఛలో పీఠాపురం సమన్వయ కర్త డా దాసరి రవిశంకర్ ఆద్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్, పాకిస్థాన్ మీద చేస్తున్న ధర్మ యుద్దానికి ప్రతి ఒక్కరి నైతిక మద్దతు అవసరమని. శత్రు మూకల పై పోరాడుతున్న సైన్యానికి, దేశానికి నాయకత్వం వహిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి దైవ బలం ఆశీస్సులు ఉండాలని భగవంతుణ్ణి ప్రార్థించామన్నాడు శత్రు సేనలను కట్టడి చేసి దేశాన్ని కాపాడే గొప్ప శక్తి సామర్థ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం మన త్రివిధ దళాలకు మెండుగా ఉన్నాయన్నారు వారి కోసం దేశమంతా ప్రార్థించే సమ యమిదిన్నారు. కార్యక్రమం లో లక్ష్మీనారాయణ, సిద్దు,బాబ్జీ పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికై ధర్నా

## కలెక్టర్‌కు నోటీసు అందజేసిన యుటిఎఫ్ నాయకులు

కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ పాఠశాల విద్యాశాఖ చేపడుతున్న పాఠశాలల పునఃవ్యవస్థీకరణ ప్రక్రియతో బాటు ఏ విధమైన స్పష్టమైన జీఓలు లేకుండానే రోజుకో ఆలోచనతో జరుగుతున్న ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ అందరిలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్‌బాబు తెలిపారు. శనివారం ఉదయం కలెక్టరేట్ లోని జిల్లా రెవిన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు ను కలిసి ధర్నాకు సంబంధించిన నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం వారం గుర్తింపు ఉపాధ్యాయ సంఘాలతో నిర్వహిస్తున్న సమావేశాల్లో సమస్యలు ప్రభుత్వం దృష్టికి తెచ్చినప్పటికీ అవి పరిష్కారానికి నోచుకోవడం లేదని ఉపాధ్యాయుల్లో చెలరేగుతున్న ఆందోళన నేపథ్యంలో పాఠశాలల పునఃవ్యవస్థీకరణకు సంబంధించిన జీఓ 117 రద్దు చేసి దాని స్థానే కొత్త జీఓ విడుదల చేసి దాని ఆధారంగా మాత్రమే పాఠశాలలను పునఃవ్యవస్థీకరించాలని, అన్ని ప్రాథమిక పాఠశాలల్లో 1:20 నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయులను నియమించాలని, అన్ని మోడల్ ప్రైమరీ స్కూల్స్‌లో 5 తరగతులు బోధించడానికి 5గురు టీచర్లను నియమించాలని, విద్యార్థుల సంఖ్య 75 మించితే పి.ఎస్.హెచ్.ఎం.పోస్టు అదనంగా కేటాయించాలని, విద్యార్థుల సంఖ్య 120 మించితే 6వ ఎస్‌జిటి., ఆ పైన ప్రతి 30 మందికి ఒక ఎస్.జి.టి. చొప్పున కేటాయించాలని కోరారు. అన్ని ప్రాథమికోన్నత పాఠశా లల్లో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు కేటాయించాలని,ెండు పోస్టులు కేటాయిస్తే ఒక లాంగ్వేజ్, రెండవది నాన్ లాంగ్వేజ్ గానుబీ 4 పోస్టులు కేటాయిస్తే రెండు లాంగ్వేజ్, రెండు నాన్‌లాంగ్వేజ్ పోస్టులు కేటాయించాలని కోరారు. గతంలో డైరెక్టర్ చెప్పిన విధం గానే బదిలీ లు, ప్రమోషన్ల ప్రక్రియలు వేర్వేరుగా నిర్వహించాలని, 610జిఓద్వారా వచ్చిన ఉపాధ్యాయుల సీనియారిటీకి రక్షణ కల్పించాలని, మున్సిపల్ పాఠశాలల్లో అప్గ్రేడేషన్ ప్రక్రియ సత్వరమే చేపట్టి ప్రమోషన్లను ఇవ్వాలని కోరారు. ఉపాధ్యాయుల ఆందోళన గమనించి పై సమస్యలు ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి సత్వరమే పరిష్కరించాలని లేని పక్షంలో మే 12వ తేదీన కడప జిల్లా డిఈఓ కార్యాలయం ఎదుట ధర్నా మరియు 16వ తేదీన రాష్ట్ర స్థాయిలో విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శులు సివి రమణ, ఏజాస్ అహ్మద్ కార్యవర్గ సభ్యులు గోపీనాథ్,రామకేశవ తదితరులు పాల్గొన్నారు.



# వీరజవాన్ మురళి నాయక్‌కు వైసీపీ నివాళి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: భారత్ పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధం లో వీరమరణం పొందిన మన తెలుగు బిడ్డ, వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి శనివారం స్థానిక మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నివాసంలో ఆయన వైసీపీ శ్రేణులతో కలిసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ జైష్టది శారద, పొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు 32 వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, ప్రొద్దుటూరు పార్టీ మండల ప్రెసిడెంట్ మార్తల ఓబుల్ రెడ్డి, రాజుపాలెం మండల పార్టీ అధ్యక్షులు కొండారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు గుర్రం లావణ్య, రాగుల శాంతి, మన్నె సత్యం, కంకర సుబ్బారెడ్డి, పాతకోట వంశీధర్ రెడ్డి, ప్రొద్దుటూరు నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షులు దేసు రామ్మోహన్ రెడ్డి, మరికొందరు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం - బాల్య వివాహల పై అవగాహన కార్యక్రమము




**సింహాద్రిపురం మేజర్‌న్యూస్:** సింహాద్రిపురం మండలం గురజాల అంగన్ వాడి సెంటర్ లో కిషోరి వికాశం సెషన్ 3 లో బాగంగా పునరుత్పత్తి ఆరోగ్యం - బాల్య వివాహల వలన కలిగే దుష్ప్రబాలు పై అవగాహన కార్యక్రమమును చేపట్టారు. కిషోరి వికాసం - వేసవి సెలవుల శిక్షణ కార్యక్రమాల ప్రణాళిక ను వారు విడుదల చేశారు.బాల బాలికలు ఒకరినొకరు పరిచయం చేసుకోవడం, లక్ష్యాలు నిర్దారించుకోవడం గురించి వివరించారు.మే నెల 6 వ తేది రుతుక్రమం పరిశుభ్రత మరియు లైంగిక విద్య, 9 వ తేదీ పునరుత్పత్తి ఆరోగ్యం - బాల్య వివాహల వలన కలిగే దుష్ప్రభాలు అలాగే 13 వ తేది బాలల హక్కుల రక్షణ పోస్కో చట్టం గురించి అవగాహన కార్యక్రమం అలాగే 16 వ తేదీ నా కౌమార దశలో రక్తహీనత బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, 20 వ తేదీ ఆడపిల్లల పట్ల లింగ వివక్ష, అసమానతలు, 23 వ తేదీ నా ఉన్నత విద్య నైపుణ్యాలు మరియు కెరీర్ మార్గదర్శకత్యం, 27 వ తేదీ నా సైబర్ నేరాలు, ఆన్లైన్ భద్రత మరియు వివిధ సమస్యలను ఎదుర్కోవడం, 30 వ తేదీన ఆర్థిక అంశాల నిర్వహణ మరియు పొదుపు, జూన్ 3వ తేదీన కౌమార బాలికల నాయకత్వం మరియు సాధికారత, 6 వ తేదీన శారీరక వ్యాయామం క్రీడలు మరియు ఆటల ప్రాముఖ్యత, 10 వ తేదీన బాల్య వివాహాల వలన కలిగే దుష్ప్రభావాలు మరియు నివారణ, అలాగే జూన్ 4 వ తేదిన రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో కిషోర బాల బాలికల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేస్తారు అని అన్నారు.ఈ కార్యక్రమానికి యం పి హెచ్ ఈ డి సుకుమార్ ,సూపర్ వైజర్ వసంత కుమారి,కేవి ప్రసన్న ,రమదేవి అంగన్ వాడి టీచర్స్ సుకన్య, అనిత పాల్గొన్నారు.

# అన్నీ తామై అంత్యక్రియలు నిర్వహించిన మే ఐ హెల్ప్‌యు ఫౌండేషన్



**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు నియోజక వర్గంలోని పెద్దముడియం మండలంపెద్దపసుపుల గ్రామం నందు నివాసం ఉంటున్న రాగి పెంచలయ్య అనే వ్యక్తి అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు ముందుకు రాకపోవడం తో జమ్మలమడుగు పట్టణంలోనీ మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి శనివారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, ట్రెజరర్ భార్గవ్ సాయి, టౌన్ ప్రెసిడెంట్ సుబహన్,సెక్రెటరీ నరేంద్ర కుమార్,నక్క గురు రాజశేఖర్, కృపా ఆగ్నిషారూన్ ట్రస్ట్ సభ్యుడు సుమన్ బాబు మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్దులకు సహాయం చేయ దలచిన ఎవరైనా దాతలు ఉంటే ఈ నెంబర్లను 82972 53484, 9182244150 సంప్రదించ వలసిందిగా ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మణరావు కోరారు.

# ఉగ్రవాదం అంతం కోసం తాము సిద్దమే ప్రొద్దుటూరు మాజీ సైనికులు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఉగ్రవాదం అంతం కోసం తాము సిద్దమేనని ప్రొద్దుటూరు మాజీ సైనికులు స్పష్టం చేశారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల పెహల్గాం ఉగ్రదాడిలో సామాన్య భారతీయ మహిళలకు పసుపు కుంకాలు దూరం చేయడం ప్రాణాలను తీయడం దుర్మార్గమైన చర్యగా వారు అభివర్ణించారు. అన్ని మతాలు అన్ని కులాలు ఐకమత్యంగా మెలుగుతున్న భారతదేశాన్ని విచ్చిన్నం చేసేందుకు దాయాది దేశం పాకిస్తాన్ కుటిల ప్రయత్నం చేస్తుందని అన్నారు దాడికి దీటుగా భారత ప్రధాని నరేంద్ర మోడీ భారత సైన్యం సమాధానం చెప్పిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఉగ్రవాదులను అంతమొందించడంలో తాము కూడా యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉన్నామని దేశానికి తమ సేవలు అవసరమైతే ప్రభుత్వం అనుమతినిస్తే యుద్ధానికి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో సుమారు 350 మంది మాజీ సైనికుల ఉన్నామని అందరము యుద్ధానికి అవసరమైన దృడత్వంతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం భారత సైనికులకు బాసటగా భారతదేశానికి అండగా నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు జయశంకర్, చంద్ర మోహన్ రెడ్డి, నారాయణ స్వామి, కృష్ణయ్య, నెల్సన్, విశ్వనాథ్, కొండారెడ్డి, మురళీమోహన్ రెడ్డి, నరసింహులు, హుస్సేన్, ఖాజాపీర్, పుల్లారెడ్డి, చంద్రశేఖర్, శంకర్ రెడ్డి, విజయ్, కే.సురేష్ బాబు, నాగేంద్ర, సుమిత్ర, సుధాకర్, రాఘవయ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# 7వ రోజు బ్రహ్మోత్సవాలలో పార్వతీ కల్యాణం హరికథ గానం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో నవాహ్నిక దీక్షతో అనగా తొమ్మిది రోజుల దీక్షతో జరుగునటువంటి శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములలో భాగంగా ఏడవ రోజు కార్యక్రమములు స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, అమ్మవారికి ప్రత్యేక పూజలు, గవ్యాంతర పూజలు, మండప పూజలు, దీక్షా హెూమాలు, గ్రామ బలిహరణ, స్వామి అమ్మవార్ల మిరవని, సాయంత్రం మండప పూజలు, దీక్షాహెూమం, గ్రామ బలిహరణ, శ్రీ గంగా రాజరాజేశ్వరి సమేత అగస్త్యేశ్వర స్వామి నంది వాహనం పై శ్రీ అభయ వరద శ్రీ సీతా రామ చంద్ర స్వామి వారు గరుడ వాహనం పై ఉత్సవ మూర్తులు పురవీధులలో మిరవని నిర్వహించారు. మైదుకూరు వాస్తవ్యులు టి.వి., ఏ.ఐ.ఆర్., మృధు మధుర గాయ కులు, మోతే ఉపేంద్ర భాగవతార్, కీబోర్డ్ ప్లేయర్ శ్రీనివాసరాజు తబలా శంకు భాస్కర్ వారిచే పార్వతీ కల్యాణం గొప్ప హరికథ గానం కార్యక్రమాలు నిర్వహిం చారు. వందలాది మంది భక్తాదులు వచ్చి స్వామి వారిని అమ్మవారినీ దర్శించి కార్యక్రమాలు తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ. కే.రామచంద్రా చార్యులు, అర్చక స్వాములు పాల్గొన్నారు.

# అగ్రవర్ణాల నుంచి దళితులకు రక్షణ కల్పించండి

## జిల్లా ఎస్పీకి దళిత సంఘాల నాయకుల ఫిర్యాదు



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :**

కడప నగర శివారుల్లోని ఇందిరానగర్‌లో ఉంటున్న దళితులకు అగ్రవర్ణాల నుంచి రక్షణ కల్పించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఇందిరానగర్ లోని నడివీధి గంగమ్మ దేవాలయం నిర్మించుకొని, ఆలయం పక్కనే టీ స్టాల్ నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్న పల్లం చంద్రయ్య అనే వ్యక్తిని అక్కడ నుంచి వెళ్లిపోవాలని అగ్రవర్ణాలకు చెందిన కొంతమంది బెదిరింపులకు పాల్పడుతున్నారని, తక్షణం అతనికి అగ్రవర్ణాల నుంచి రక్షణ కల్పించాలని విన్నవించారు. ఈ విషయమై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను కలిసి దళిత సంఘాల నాయకులు వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరానగర్ లో నడివీధి గంగమ్మ ఆలయాన్ని పల్లం చంద్రయ్య నిర్మించారని, పక్కనే ఒక టీ స్టాల్ కూడా ఏర్పాటు చేసుకొని తన కుటుంబ జీవనం జీవనోపాధి సాగిస్తున్నారన్నారు. ఈ టీ స్టాల్ వల్ల నేను, నా తల్లి, నా భార్య నా ఇద్దరు పిల్లలను పోషించుకుంటున్నానని, ఆలయంలో ధూప దీప నైవేద్యములో చేసుకుంటూ అమ్మవారికి సేవ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానన్నారు. కానీ అక్కడ టీ స్టాల్ ఉండడం ఇష్టం లేని కొంతమంది అగ్రవర్ణాల చెందిన వారు టీ స్టాల్ ఎవరికి అసౌకర్యంగా లేకపోయినా కొంతమంది పేర్లతో దొంగ సంతకాలు చేసి నగరపాలక సంస్థ కమిషనర్ కు ఫిర్యాదు చేశారన్నారు. తనను తన టీ స్టాల్ ను అక్కడినుంచి తొలగించేందుకే ఇలాంటి కుట్రలు పన్నుతున్నారని, ఆలయం పక్కన ఉన్న ఈ టీ స్టాల్ లో ఎస్సీ, ఎస్టీ బీసీ పేద వర్గాలు కూర్చోవడం సహించలేక ఇలాంటి కుట్రలకు తెర లేపారని ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ఇదే విషయాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ దృష్టికి కూడా తీసుకువెళ్లామని, తమరు కూడా మమ్మల్ని వేధింపుల గురి చేసిన అగ్రవర్ణాలపై చర్యలు తీసుకొని మాకు రక్షణ కల్పించాలని కోరారు. సమాజంలో ఎన్ని మార్పు లు చోటు చేసుకుంటున్నా ఇందిరానగర్ లో మాత్రం కొంతమంది ఇలా కుల వివక్ష చూపించడం, దళితుల జీవనోపాధిని దూరం చేసేందుకు దొంగ సంతకాలతో కుట్రలు పన్నడం దారుణమైన విషయమన్నారు. పల్లం చంద్ర య్యకు తమంతా అండగా ఉంటామని, అగ్రవర్ణాల వేధింపుల ను ఎదుర్కొని న్యాయం జరిగే వరకూ పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బాధితుడు పల్లం చంద్రయ్య, దళిత ఫోరం కన్వీనర్ బూసిపాటి కిషోర్, మహజన పార్టీ వ్యవస్థాపకులు సంగటి మనోహర్, దళిత సంఘాల నాయకులు సుబ్బరామయ్య, శ్యాంసన్, లక్ష్మీ నారాయణ, మోహన్, గిద్దలూ రు బాబు, ఆవుల మోహన్, సుబ్బా రావు తదితరులు పాల్గొన్నారు.

# ఖరిఫ్ యాక్షన్ ప్లాన్ భాగంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ర్యాలీ

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు మండలం కామనూరు గ్రామంలో ఈరోజు ప్రకృతి వ్యవసాయం సిబ్బంది కలిపి యాక్షన్ ప్లాన్ భాగంగా ర్యాలీ నిర్వహించి వీధివీధిన ఘనజీవామృతం ఉండగా డిఏపి దండగ అని నినాదాలు చేస్తూ గ్రామముతో తిరిగారు ప్రకృతి వ్యవసాయం గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ షేక్ షమీమ్. ప్రకృతి వ్యవసాయ రైతు గౌసు లాజం. కు సన్మానం చేసి ఆ రైతు మాట్లాడించడం జరిగినది ఆ రైతు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల మనందరికీ మంచి ఆహారం అందుతుంది ఆహారం తినడం వల్ల మనందరం బాగుంటాయి అని చెప్పి రైతు వివరించారు . కామనూరు ఎంపీటీసీ పుష్పరాజు మాట్లాడుతూ. నేను కూడా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నాను వరి పంట పండిస్తున్నాను పురుగుమందులు వాడకుండా మీరు కూడా ప్రకృతి వ్యవసాయం చేసి పర్యావరణాన్ని ఇటు మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళ రైతులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాధవి. శ్యామ్. అనిత. స్వప్నిక హాజరైనారు.

